@vaartanews @mvnewstv www.mivaartanews.com
TGBIL/25/A0512
మన వార్త
AP EDITION
ప్రతి అక్షరం... ప్రజల కోసం
విజయవాడ
గురువారం 15 అక్టోబర్ 2026
సంపుటి : 2
సంచిక : 260
పేజీలు : 8 వెల : 5/-

వార్త తెలుగు డిజిటల్ దినపత్రిక
విలేకరులు కావలెను
ఈ క్రింది నెంబర్లకు వాట్సప్ ద్వారా తమ వివరాలు పంపగలరు
96763 94932

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న
మీ వార్తన్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గాల వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు,
మండలాల వారీగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL

# మోగిన ఎన్నికల నగారా



- 28న కార్పొరేషన్లు, మున్సిపాల్టీలు, నగరపంచాయతీలకు పోలింగ్
- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఈమేరకు షెడ్యూల్ విడుదల
- రాష్ట్రవ్యాప్తంగా నేటి నుంచే ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినట్లు ప్రకటించారు.

**అమరావతి**

రాష్ట్రంలో ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న స్థానిక సంస్థల ఎన్నికల సమరం రానే వచ్చింది. స్థానిక సమరానికి సంబంధించిన పూర్తి ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా విడుదల చేశారు. ఈ రోజు నుంచే ఎన్నికల ప్రక్రియ ప్రారంభమై, డిసెంబరు 2వ తేదీ వరకు సుదీర్ఘంగా కొనసాగనుంది. 13 మున్సిపల్ కార్పొరేషన్లు, 77 మున్సిపాలిటీలు, 10 నగర పంచాయతీలతో పాటు ఎంపీటీసీ, జడ్పీటీసీ, మూడు విడతలుగా పంచాయతీ ఎన్నికలకు ముహూర్తం ఖరారైంది. ఈ క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా నేటి నుంచే ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినట్లు ప్రకటించారు. - మిగతా3లో



## సౌదీలో దాడులు వెంటనే ఆపాలి

- ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదు'
- భారతీయులకు కేంద్రం అడ్వైజరీ
- హూతీ తిరుగుబాటు దారులు సౌదీలోని పౌర మౌలిక సదుపాయాలపై చేస్తున్న దాడుల్ని భారత్ ఖండించింది
- అక్కడి భారతీయులకు ఎంఈఏ కీలక మార్గదర్శకాలు జారీ



## చైనాతో సంబంధాలు సాధారణ స్థితికి రావాలంటే వాస్తవాధీన రేఖ స్థిరంగా ఉండాలి

- సరిహద్దుల్లో ఎటువంటి అశాంతి చెలరేగినా దానికి పర్యవసానాలు ఉంటాయి
- విదేశాంగ మంత్రి జైశంకర్ స్పష్టం
- రెండు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడుల విస్తరణ సరిహద్దు వద్ద శాంతితోనే ముడిపడి ఉన్నాయి

## జంతర్‌మంతర్ భారత ప్రజలది

- సీజేపీ నేతల కస్టడీపై విపక్షాలు ఫైర్
- సీజేపీ కార్యకర్తల జైలుకు పంపడంపై విపక్షాలు ఆగ్రహం
- యువతను జైలుకు పంపడం పిరికిపంద చర్యగా అభివర్ణించాయి.





## విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

- రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్నారు.
- అంతరాలయంలో పూజల అనంతరం అర్చకులు రాష్ట్రపతికి వేదాశీర్వచనం
- ఆలయ అధికారులు పట్టువస్త్రాలు, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు.
- సరస్ మేళాలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము
- వైభవంగా శరన్నవరాత్రి మహోత్సవాలు



## ఢిల్లీలో అక్టోబర్ 16న 'తిరంగా' నిరసన..

- కొత్త ఆందోళనకు అభిజీత్ దీప్కే పిలుపు..
- సాయంత్రం 5 గంటలకు సెంట్రల్ పార్క్‌లో కార్యక్రమం
- నిరసనకు 'లెహ్రా దో తిరంగా' పేరు..
- సౌరవ్ దాస్, ఆశుతోష్ రంకాల అరెస్టుకు నిరసనగా కార్యక్రమం
- అజింక్య షిండే వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల
- స్థానికంగా తిరంగా మార్చ్‌లు నిర్వహించాలని దీప్కే పిలుపు

## 2,721 ఉపాధ్యాయ పోస్టులతో నోటిఫికేషన్ విడుదల



ఉపాధ్యాయ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు కూటమి ప్రభుత్వం మరో అవకాశం

2,721 పోస్టులతో డీఎస్సీ-2026 ప్రాథమిక నోటిఫికేషన్ విడుదల చేసింది.

**అమరావతి**

ఉపాధ్యాయ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు కూటమి ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది. 2,721 పోస్టులతో డీఎస్సీ-2026 ప్రాథమిక నోటిఫికేషన్ విడుదల చేసినట్లు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఇందులో 350 ప్రత్యేక విద్య పోస్టులు ఉన్నాయని ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకూ మెరుగైన విద్య, వ్యక్తిగత శ్రద్ధ అందించడమే లక్ష్యమని స్పష్టం చేశారు. దరఖాస్తుల స్వీకరణ ఆన్‌లైన్‌లోనే ఉంటుందని కంప్యూటర్ ఆధారిత పరీక్ష నిర్వహిస్తామని లోకేశ్? వెల్లడించారు. డీఎస్సీ - మిగతా3లో



## దేశ సాంస్కృతిక వారసత్వానికి అంతర్జాతీయంగా గుర్తింపు పెరుగుతోంది

- అక్టోబర్ 14 నుంచి 16 వరకు ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరుగుతున్న 'బృహత్తర భారత్
- ప్రపంచవ్యాప్తంగా భారతదేశ సాంస్కృతిక సంబంధాలపై అంతర్జాతీయ సదస్సు'ను ఉద్దేశించి పంపిన సందేశంలో మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు.

# స్థానిక ఎన్నికల్లో పోటీపై టీడీపీ, జనసేన చర్చలు సఫలం

- 2 రోజుల్లో జాబితా
- స్థానిక సంస్థల ఎన్నికల్లో సీట్ల సర్దుబాటుపై సీఎం చంద్రబాబుతో జనసేన నేతల సమావేశం
- ఎన్నికల్లో పోటీపై టీడీపీ, జనసేన చర్చలు సఫలమయ్యాయని ఎమ్మెల్యే బొలిశెట్టి తెలిపారు.
- స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమిగానే పోటీ చేస్తున్నాం
- బలంగా ఉన్నచోట గెలవాలని చంద్రబాబు చెప్పారు



**అమరావతి**

స్థానిక ఎన్నికల్లో కూటమి సీట్ల సర్దుబాటు పంచాయితీకి తెరపడింది. మేయర్ పీఠాల దగ్గర మొదలైన చర్చలు అభ్యర్థుల ప్రకటన దిశగా చేరాయి. సీట్ల కోసం కొట్టుకుంటున్నారన్న సంకేతాలు ఇవ్వకుండా ఎవరి మనోభావాలు దెబ్బతినకుండా కూటమి పార్టీల నేతలు సర్దుబాటు చేసుకున్నారు. సీఎం చంద్రబాబుతో జనసేన నేతల సమావేశం ముగిసింది. ఈ సందర్భంగా చంద్రబాబుకు జనసేన నేతలు ధన్యవాదాలు తెలిపారు. భేటీ - మిగతా3లో

# సౌదీలో దాడులు వెంటనే ఆపాలి



పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో సౌదీ అరేబియాలో పౌర మౌలిక సదుపాయాలు, విమానాశ్రయాలు, చమురు క్షేత్రాలను లక్ష్యంగా చేసుకొని జరుగుతున్న దాడులను భారతదేశం ఖండించింది. ఈ దాడులు తక్షణమే నిలిపివేయాలని, ఎంత మాత్రం పౌర మౌలిక సదుపాయాలపై దాడులు ఆమోదయోగ్యం కాదని ఈ మేరకు భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ (వీజూూ) స్పష్టం చేసింది. సౌదీలోని భారత పౌరుల కోసం అక్కడి భారత రాయబార కార్యాలయం (ఎంబసీ) ప్రత్యేక అడ్వైజరీ జారీ చేసింది. పౌరులు భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, స్థానిక అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేసింది. ఇదే సమయంలో విదేశాల్లోని భారత పౌరుల సంక్షేమం, భద్రత తమ ప్రథమ ప్రాధాన్యం అని ఎంఈఏ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వెల్లడించారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో జైస్వాల్– పలు కీలక అంశాలపై భారత వైఖరిని వెల్లడించారు.

సౌదీ అరేబియాలో జరుగుతున్న దాడుల పట్ల విచారం వ్యక్తం చేసిన భారత్– సౌదీ ప్రజలు, ప్రభుత్వానికి సంఘీభావం తెలుపుతోందని జైస్వాల్ పేర్కొన్నారు. ఆ దేశ సార్వభౌమత్వం, సమగ్రతను కాపాడుకునే ప్రయత్నాలకు భారత్ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. ఆ ప్రాంతంలో త్వరలోనే శాంతి చర్చలు జరిగి, సాధారణ పరిస్థితులు నెలకొనాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇక రియాద్‌లోని కింగ్ ఖాలిద్ అంతర్జాతీయ విమానాశ్రయంపై అక్టోబర్ 10న జరిగిన దాడిలో మొత్తం ఒక భారతీయుడు సహా మొత్తం 13 మంది మరణించగా, మరో 10 మంది భారతీయులు గాయపడ్డారు. మృతుడి కుటుంబ సభ్యుల మేరకు సౌదీలోనే అంత్యక్రియలు నిర్వహించారు. యెమెన్‌లోని ఇరాన్ మద్దతు ఉన్న హూతీ తిరుగుబాటుదారులు కొద్ది రోజులుగా సౌదీపై వరుస దాడులకు పాల్పడుతున్న క్రమంలో ఈ ఘటన జరిగింది. గాయపడిన భారతీయుల్లో పలువురు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు.

**భారతీయులకు ఎంబసీ కీలక మార్గదర్శకాలు**

ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా దాడులు జరుగుతున్నందున అక్కడి భారతీయులకు, భారత రాయబార కార్యాలయం కీలక మార్గదర్శకాలు జారీ చేసింది. భారతీయులు అత్యవసరం అయితే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావొద్దని, స్థానిక అధికారుల సూచనల్ని కచ్చితంగా పాటించాలని పేర్కొంది. జరుగుతున్న పరిణామాలకు సంబంధించి వీడియోలు, వార్తల్ని ధ్రువీకరించకుండా సోషల్ మీడియాలో ప్రచారం చేయొద్దని స్పష్టం చేసింది. భారతీయులకు సహాయం చేసేందుకు ఎంబసీ 24 గంటల కంట్రోల్ రూంను ఏర్పాటు చేసింది. అత్యవసర పరిస్థితుల్లో ం966– 536216082 (వాట్సాప్) నంబర్‌కు సందేశాలు పంపొచ్చు. ఇంకా 8002471234 నంబరు ద్వారా అధికారుల్ని సంప్రదించొచ్చు. మరోవైపు గల్ఫ్, హర్మూజ్ జలసంధి ప్రాంతాల్లో వాణిజ్య నౌకలపై దాడులు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్రం అప్రమత్తమైంది. ఈ క్రమంలో భారత జాతీయ భద్రతా సలహాదారు (చీూూ) అజిత్ డోభాల్ అక్టోబర్ 12న ఇరాన్ సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ సెక్రటరీ మొహసేన్ రెజాయితో ఫోన్‌లో మాట్లాడినట్లు రణధీర్ జైస్వాల్ వెల్లడించారు. సముద్ర మార్గాల్లో భారత నావికులు, చమురు ట్యాంకర్ల భద్రతపై ఇరువురు చర్చించినట్లు తెలిపారు. ఇటీవల వారం వ్యవధిలోనే భారతీయ సిబ్బంది ఉన్న 3 వాణిజ్య నౌకలపై వరుస దాడి ఘటనలు సముద్ర భద్రతపై ఆందోళనలు పెంచాయి.

**ఢిల్లీలో దీ×మీుజుజ హోం మంత్రుల భేటీ– బంగ్లాదేశ్ హాజరు**

ఇక కేంద్ర హోం మంత్రి అమిత్ షా అధ్యక్షతన న్యూఢిల్లీలో తొలి బిమ్‌స్టెక్ (దీ×మీుజుజ) హోం మంత్రుల భేటీ జరిగినట్లు జైస్వాల్ తెలిపారు. ఇందులో బంగ్లాదేశ్‌తో సహా అన్ని సభ్యదేశాలు పాల్గొన్నాయని వెల్లడించారు. ఇందులో ఉగ్రవాద నిర్మూలన, మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై చర్యలు, మనీలాండరింగ్ నియంత్రణలో సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని పునరుద్ఘాటిస్తూ 'దిల్లీ డిక్లరేషన్'ను ఆమోదించారని ఎంఈఏ అధికార ప్రతినిధి వివరించారు. కొంతకాలంగా భారత్– బంగ్లాదేశ్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొనగా, దిల్లీలో నిర్వహించిన ఈ సమావేశంలో బంగ్లాదేశ్ పాల్గొనడం ప్రాధాన్యం సంతరించుకుంది. దిల్లీ నిరసనలపై ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల విభాగం (రాుఎజుం=) చేసిన వ్యాఖ్యలను కూడా భారత్ తీవ్రంగా తప్పుబట్టింది. ఇది భారతదేశ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడమేనని, ఆ వ్యాఖ్యలు అనుచితమని తోసిపుచ్చింది. ప్రపంచంలో ఇతర ప్రాంతాల్లో జరుగుతున్న అణచివేతలపై స్పందించని ఓహెచ్‌సీహెచ్‌ఆర్ వైఖరి ఏకపక్షంగా ఉందని భారత్ వైఖరిని వెల్లడించారు జైస్వాల్.

## చైనాతో సంబంధాలు సాధారణ స్థితికి రావాలంటే

# వాస్తవాధీన రేఖ స్థిరంగా ఉండాలి

భారత్– చైనా మధ్య సంబంధాలు సాధారణ స్థితికి రావాలంటే 'వాస్తవాధీన రేఖ' వెంబడి పరిస్థితి స్థిరంగా ఉండాలని విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ అన్నారు. సరిహద్దుల్లో ఎటువంటి అశాంతి చెలరేగినా దానికి పర్యవసానాలు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. రెండు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడుల విస్తరణ సరిహద్దు వద్ద శాంతితోనే ముడిపడి ఉన్నాయని అభిప్రాయపడ్డారు. దిల్లీలో జరిగిన 'బ్లూమ్‌బెర్గ్ న్యూ ఎకానమీ ఫోరమ్'లో ప్రసంగిస్తూ ఈ మేరకు వ్యాఖ్యానించారు.

"చైనాకు మేము చెప్పే విషయం ఒకటే 'మీరు ఇరు దేశాల మధ్య సాధారణ సంబంధాలను కోరుకున్నా, మిగిలిన సంబంధాలు ముందుకు సాగాలన్నా సరిహద్దు స్థిరంగా ఉండాలి. సరిహద్దు ప్రాంతాల్లో శాంతి అనేది చాలా స్పష్టమైన, సహజమైన విషయం'" అని ఆయన అన్నారు. 2024 నుంచి ూూజ వెంబడి పరిస్థితి చాలా వరకు అదుపులోకి వచ్చిందని, ఫలితంగా సంబంధాలు సాధారణ స్థితి వైపు పయనిస్తున్నాయని జైశంకర్ పేర్కొన్నారు. తూర్పు లద్దాఖ్‌లో నాలుగన్నర ఏళ్లకు పైగా కొనసాగిన సైనిక ప్రతిష్టంభన కారణంగా దెబ్బతిన్న సంబంధాలను సరిదిద్దడానికి గత కొన్ని నెలలుగా ఇరుపక్షాలు చర్యలు చేపట్టాయి. చివరకు ఇరు దేశాల మధ్య పలు దఫాల చర్చల అనంతరం ప్రతిష్టంభన 2024 చివరలో ముగిసింది. ఈ క్రమంలోనే సరిహద్దు సమస్యపై ఏదైనా 'ప్రారంభ దశ ఒప్పందం' కుదిరితే దేశంలో మరిన్ని చైనా పెట్టుబడులను భారత్ అనుమతిస్తుందా అన్న ప్రశ్నకు సమాధానంగా, వివిధ



అవకాశాలను పరిశీలిస్తున్నామని జైశంకర్ స్థూలంగా చెప్పారు. "మేము ఇప్పుడు ఆ అవకాశాలను పరిశీలిస్తున్నాం. భవిష్యత్తులో పరిస్థితి ఎలా ఉంటుందో చూడాలి. అయితే, వ్యాపారం చేయడానికి ముందు సరిహద్దు సమస్యను తప్పనిసరిగా పరిష్కరించుకోవాలని మేము పట్టుబట్టడం లేదు. మేము పెద్ద నిబంధనలు లేదా కఠినమైన షరతులు పెట్టడం లేదు. మా అంచనాలు చాలా తక్కువగా ఉన్నాయి. కేవలం శాంతి, ప్రశాంతతను పాటించడం మాత్రమే కావాలి. సరిహద్దు సమస్య పరిష్కారం తప్ప మరేదానితోనూ ఈ 'ప్రారంభ దశ ఒప్పందాన్ని' నేను ముడిపెట్టను. వ్యాపారం లేదా మార్కెట్ యాక్సెస్ అంశాలకు సంబంధించి మేము అనుసరించే విధానాలు వేరుగా పరిగణిస్తాం."

చైనాతో ఉన్న ఆర్థికపరమైన అంశాలపై కూడా విదేశాంగ మంత్రి జైశంకర్ ఆందోళన వ్యక్తం చేశారు. "చైనాతో మాకు చాలా కీలకమైన ఆర్థిక సమస్యలు కూడా ఉన్నాయి. నేడు వాణిజ్య సమతుల్యతను పరిశీలిస్తే, అది పూర్తిగా చైనా వైపే మొగ్గు చూపి ఉంటోంది. ఈ అసమతుల్యత తీవ్రంగా ఒకే వైపునకే ఉంది. ప్రపంచంలోని ఇతర దేశాలతో అనేక రంగాల్లో మేము విజయవంతంగా వాణిజ్యం సాగిస్తున్నా, చైనాలో మాత్రం మాకు మార్కెట్ ప్రవేశం లభించలేదు. అక్కడ ఆయా రంగాల్లో మా వ్యాపార కార్యకలాపాలు విజయవంతం కాలేదు. మేము వారికి సమానమైన వాణిజ్య అవకాశాలను కల్పించినట్లుగా, చైనాలో మాకు అటువంటి సమాన అవకాశాలు లభించడం లేదని మేము భావిస్తున్నాం." అని ఆయన పేర్కొన్నారు. ఈ క్రమంలోనే 2020 నాటి గల్వాన్ లోయ ఘర్షణల గురించి కూడా జైశంకర్ ప్రస్తావించారు. అవి ఇరు దేశాల సంబంధాలపై ఎంత తీవ్రమైన ఒత్తిడిని కలిగించాయో గుర్తు చేశారు. "1975 నుంచి 2020 వరకు అంటే దాదాపు 45 ఏళ్ల పాటు సరిహద్దులో ఎటువంటి రక్తపాతం జరగలేదు. చివరిసారిగా 1975లో ప్రాణనష్టం జరిగింది. ఆ తర్వాత కాలంలో భారత్– చైనా సంబంధాలు మెరుగుపడ్డాయి. అనంతరం 2020లో మేము కొవిడ్ లాక్‌డౌన్ పరిస్థితుల్లో ఉన్నప్పుడు సరిహద్దులో వరుస సమస్యలు తలెత్తాయి. చివరకు అవి ఘర్షణకు దారితీసి ఇరువైపులా పలువురు సైనికులు ప్రాణాలు కోల్పోయారు. మా దృష్టిలో ఇది 1975 నుంచి కొనసాగుతున్న పరిస్థితులకు పూర్తిగా భిన్నమైన పరిణామం. సరిహద్దు ప్రాంతాల్లో శాంతికి భంగం కలిగితే అది సంబంధాలపై ప్రభావం చూపుతుంది," అని జైశంకర్? అన్నారు. శాంతిని పునరుద్ధరించే వరకు తర్వాతి కొన్నేళ్లలో ఆ పరిణామాలు స్పష్టంగా కనిపించాయని జైశంకర్ పేర్కొన్నారు.

# 'జంతర్‌మంతర్ భారత ప్రజలది'

దిల్లీలోని జంతర్?మంతర్ వద్ద నిరసన తెలిపిన కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) కార్యకర్తలను జ్యుడీషియల్ కస్టడీకి పంపడంపై ప్రతిపక్షాలు తీవ్రంగా స్పందించాయి. జాతీయ జెండాను ప్రదర్శించినందుకు యువతను జైలుకు పంపడమేంటని ప్రశ్నించాయి. నిరసన తెలిపే హక్కును హరించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విపక్ష నేతలు విమర్శించారు. జంతర్‌మంతర్ దేశ ప్రజలదని, దాన్ని తిరిగి సాధించుకుంటామని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించేవారిని జైల్లో పెడుతున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. జంతర్‌మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన తెలుపుతూ త్రివర్ణ పతాకాన్ని ప్రదర్శించడం నేరం కాదని రాహుల్ గాంధీ ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. ఇలా చేసినందుకు యువతను జైలుకు పంపడం పిరికిపంద చర్యగా అభివర్ణించారు. విద్యార్థులు, యువత, జర్నలిస్టులు, ఇండియా కూటమి వేర్వేరు వేదికలపై ఉన్నప్పటికీ అందరి లక్ష్యం ఒక్కటే. రాజ్యాంగం కల్పించిన హక్కులను కోరుతూ పౌరులు చేస్తున్న ఆందోళనలన్నీ ఒకే పోరాటంలో భాగం. జంతర్‌మంతర్ భారత ప్రజలకు చెందినది. దాన్ని తిరిగి సాధించుకుంటాం. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును కాపాడుకోవాల్సిన అవసరం ఉంది' అని రాహుల్ గాంధీ తెలిపారు.

**ముందు ఓటు తర్వాత నిరసన హక్కు చోరీ : ఖర్గే**

"ఎస్ఐఆర్ ప్రక్రియకు వెలుపల ఉన్న 13.3 కోట్ల మందిని కేంద్ర హోంమంత్రి అమిత్ షా 'చొరబాటుదారులుగా అభివర్ణించడం వారి జాతీయతను అవమానించడమే. సుప్రీంకోర్టు నిర్ణయం ఉన్నప్పటికీ జంతర్‌మంతర్‌ను నిరసనలకు అనుమతించిన ప్రదేశాల జాబితా నుంచి తొలగించడం అంటే మొదట ఓటు చోరీ ఇప్పుడు నిరసన తెలిపే హక్కు చోరీనే అవుతుంది. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు రక్షణ కల్పించడం ఆపాలి. యువ నిరసనకారులను జైలుకు పంపడం, ఆందోళనకారులపై పోలీసులు బలప్రయోగం చేయడం, మహిళల పట్ల దురుసుగా వ్యవహరించారు. ఆర్ఎస్ఎస్‌కు అనుబంధంగా ఉన్నట్లు తాను పేర్కొన్న కొన్ని వర్గాలకు అధికారులు స్వేచ్ఛనిస్తున్నారు. మోదీ–షా ప్రభుత్వ విధానాలకు ప్రజలు తలవంచబోరని, బీజేపీని ప్రతి అంశంపై నిలదీస్తారు. దేశ ప్రజలు తమ గొంతు వినిపిస్తూనే ఉంటారు"

**'మన దేశంలో మన జెండా ఎగరేయడం నేరమా?'**

ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, దిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కూడా సీజేపీ కార్యకర్తలపై చర్యలను తప్పుబట్టారు. సొంత దేశంలో జాతీయ జెండాను ప్రదర్శించడం నేరమా అని ప్రశ్నించారు. పోలీసుల చర్య పూర్తిగా హాస్యాస్పదంగా ఉందని ఎక్స్‌లో వ్యాఖ్యానించారు. శివసేన (యూబీటీ) నేత ఆదిత్య ఠాక్రే కూడా సీజేపీ కార్యకర్తల అరెస్టును ప్రజాస్వామ్యంపై దాడిగా అభివర్ణించారు. జంతర్ మంతర్ వద్ద త్రివర్ణ పతాకాన్ని ప్రదర్శించిన యువతను జైలుకు పంపడమేంటని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యాన్ని తిరిగి సాధించుకునే వరకు ప్రభుత్వానికి, దేశభక్తులైన యువతకు మధ్య పోరాటం కొనసాగుతుందని వ్యాఖ్యానించారు.

**అరెస్టయిన యువతకు అండగా డీఎంకే**

తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, డీఎంకే అధ్యక్షుడు ఎంకే స్టాలిన్ సైతం ఈ ఘటనపై స్పందించారు. ఎంతమంది నిరసనకారులను ప్రభుత్వం నిర్బంధించగలదని, ఎంతమంది యువత గొంతులను అణచివేయగలదని ప్రశ్నించారు. యువతను జైలుకు పంపే కొద్దీ రాజకీయాలతో సంబంధం లేని సాధారణ పౌరులు సైతం వీధుల్లోకి వచ్చి తమ నిరసనను వ్యక్తం చేస్తారని అన్నారు. సౌరవ్ దాస్, ఆశుతోష్‌కు అవసరమైన న్యాయ సహాయం అందించేందుకు డీఎంకే సిద్ధంగా ఉందని తెలిపారు. నిరసనకారులపై చర్యలు ప్రజల్లో మరింత వ్యతిరేకతను పెంచుతాయని హెచ్చరించారు.

ఇదిలా ఉండగా, ఆందోళనల సమయంలో పలువురు నిరసనకారులను పోలీసులు కొట్టారని మీడియా సమావ్ఏశంలో రాహుల్ ఆరోపించారు. ప్రజల ముక్తకంఠాన్ని అణచివేయాలని చూస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని కేంద్ర ప్రభుత్వాన్నిహెచ్చరించారు. శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న వీరికి కులం, మతం, లింగ భేదాలు లేవని చెప్పారు. ముక్త కంఠంతో పోరాడుతున్న వారిపై దాడులు సహించబోమని పేర్కొన్నారు. ప్రధాని మోదీ, అమిత్ షా ఈ ప్రజా గళానికి వ్యతిరేకంగా నిలబడుతున్నారని, ఆ ప్రయత్నాన్ని వెంటనే విరమించుకోవాలని సూచించారు. దౌర్జన్యాలకు పాల్పడుతున్న పోలీసుల వీడియోలు తీసి, ఆ ఆధారాలను తమకు పంపాలని విద్యార్థులకు సూచించినట్లు వెల్లడించారు. ఈ వ్యవహారం ముగిసిన తర్వాత ఆ సాక్ష్యాధారాలతో విద్యార్థులపై చేయి చేసుకున్న వారికి శిక్ష పడేలా చేస్తామన్నారు.

**పోలీస్ స్టేషన్‌లోనూ కొట్టారని ఆరోపణ**

తనపై ఓ మహిళా కానిస్టేబుల్ దాడి చేశారని ఎన్ఎస్‌యూఐ మహిళా కార్యకర్త తెలిపారు. నిరసనలో పాల్గొన్న కార్యకర్తలను పోలీసులు మూడు బస్సుల్లో ఎక్కించి అదుపులోకి తీసుకున్నారని చెప్పారు.

## ఢిల్లీలో అక్టోబర్ 16న 'తిరంగా' నిరసన..



తమ పార్టీ సహ కన్వీనర్లు సౌరవ్ దాస్, ఆశుతోష్ రంకాలను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ అక్టోబర్ 16న ఢిల్లీలోని కన్నాట్ ప్లేస్‌లో త్రివర్ణ పతాక ప్రదర్శన నిర్వహించనున్నట్లు కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే ప్రకటించారు. దేశభక్తులంతా జాతీయ జెండాలతో సెంట్రల్ పార్క్‌కు రావాలని పిలుపునిచ్చారు. సోషల్ మీడియా వేదిక 'ఎక్స్'లో విడుదల చేసిన వీడియో సందేశంలో ఈ నిరసనకు 'లెహ్రావో దో తిరంగా' అని పేరు పెట్టినట్లు దీప్కే తెలిపారు. కేవలం త్రివర్ణ పతాకాన్ని ప్రదర్శించినందుకే సౌరవ్ దాస్, ఆశుతోష్ రంకాలను జైలుకు పంపారని ఆయన ఆరోపించారు. అక్టోబర్ 16న సాయంత్రం 5 గంటలకు కన్నాట్ ప్లేస్‌లోని సెంట్రల్ పార్క్‌కు జాతీయ జెండాలతో చేరుకోవాలని కోరారు. త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయడం నేరం కాదని ఈ కార్యక్రమం ద్వారా చాటిచెబుతామని అన్నారు. ఢిల్లీకి రాలేని వారు తమ ప్రాంతాల్లో తిరంగా మార్చ్‌లు నిర్వహించాలని దీప్కే విజ్ఞప్తి చేశారు. జాతీయ జెండా తమ గర్వకారణమని, దాన్ని ప్రదర్శించడం నేరం కాదనే సందేశాన్ని అందించాలని కోరారు. ఈ నిరసన తర్వాత తనను కూడా అరెస్టు చేసే అవకాశం ఉందని, అయినా ఆందోళన చెందడం లేదని చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లోనూ త్రివర్ణ పతాకాన్ని ప్రదర్శిస్తానని స్పష్టం చేశారు.

**ఐదు రోజుల జ్యుడీషియల్ కస్టడీ**

మరోవైపు, జంతర్ మంతర్‌లోకి అక్రమంగా ప్రవేశించిన కేసులో సౌరవ్ దాస్, ఆశుతోష్ రంకాలకు బుధవారం ఐదు రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించారు. సీజేపీకి చెందిన మరో నేత అజింక్య షిండే వ్యక్తిగత పూచీకత్తుపై విడుదలయ్యారు. దాస్‌ను తీహార్ జైలులోని రెండో నంబర్ జైలులో, రంకాను నాలుగో నంబర్ జైలులో వేర్వేరుగా ఉంచినట్లు ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వర్గాలు తెలిపాయి. ముగ్గురు సీజేపీ సభ్యులను జంతర్ మంతర్‌లోకి చొరబడినందుకు ముందస్తు నిర్బంధంలోకి తీసుకున్నారు. జంతర్ మంతర్‌ను నిరసనలకు కేటాయించిన అధికారిక ప్రదేశాల జాబితా నుంచి తొలగించిన నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నట్లు సమాచారం.

## దేశ సాంస్కృతిక వారసత్వానికి అంతర్జాతీయంగా గుర్తింపు పెరుగుతోంది



భారతదేశ సంగీతం, నృత్యం, సినిమాలు, వంటకాలు దేశాన్ని ప్రపంచవ్యాప్తంగా ఉన్న సమాజాలతో అనుసంధానిస్తున్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. వీటి వల్ల దేశ సాంస్కృతిక వారసత్వానికి అంతర్జాతీయంగా గుర్తింపు పెరుగుతోందని కొనియాడారు. చారిత్రక కట్టడాలను పరిరక్షించడంతో పాటు 'జ్ఞాన్ భారతం' కార్యక్రమం ద్వారా భారత పురాతన తాళపత్రాల వారసత్వాన్ని కూడా ప్రభుత్వం పరిరక్షిస్తోందని ఆయన తెలిపారు. అక్టోబర్ 14 నుంచి 16 వరకు దిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరుగుతున్న 'బృహత్తర భారత్: ప్రపంచవ్యాప్తంగా భారతదేశ సాంస్కృతిక సంబంధాలపై అంతర్జాతీయ సదస్సు'ను ఉద్దేశించి పంపిన సందేశంలో మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్ర సాంస్కృతిక శాఖ కార్యదర్శి వివేక్ అగర్వాల్ ప్రధాన మంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ కూడా పాల్గొన్నారు. విదేశాల నుంచి పురాతన కళాఖండాలను తిరిగి భారత్?కు తీసుకువచ్చే ప్రయత్నాలు కొత్త ఊపును అందుకున్నాయని తెలిపారు. అదే సమయంలో భారతదేశ సాంస్కృతిక వారసత్వానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పెరుగుతోందని మోదీ చెప్పారు. భారతదేశ సాంస్కృతిక వారసత్వం, సరిహద్దులకు అతీతంగా విస్తరించిన దాని నాగరికతా వారసత్వం అనే ఇతివృత్తంతో జరుగుతోంది. ఈ సదస్సును కేంద్ర సాంస్కృతిక శాఖ పరిధిలోని 'ఇందిరా గాంధీ నేషనల్ సెంటర్ ఫర్ ది ఆర్ట్స్' (×+చీజూూ) నిర్వహిస్తోంది. ప్రపంచంతో భారతదేశానికి ఉన్న చారిత్రక, సమకాలీన సాంస్కృతిక సంబంధాలపై చర్చించేందుకు ఈ సదస్సును నిర్వహిస్తున్నారు. దీనికి వివిధ దేశాల ప్రతినిధులు, రాయబారులు, పండితులు హాజరవుతున్నారు. అలాగే, రవీంద్రనాథ్ ఠాగూర్ ఆధ్యాత్మిక మార్గదర్శకత్వంలో అప్పటి కలకత్తాలో 1926 అక్టోబర్ 14న భారతీయ పండితుల బృందం స్థాపించిన 'గ్రేటర్ ఇండియా సొసైటీ' (బృహత్తర భారత్ పరిషత్) శతజయంతి ఉత్సవాలకు కూడా ఇది వేదికైందని ×+చీజూూ పేర్కొంది.

## షార్జాలో భారతీయుడికి జాక్‌పాట్.. లాటరీలో రూ. 13 కోట్లు!

యూఏఈలోని షార్జాలో నివసిస్తున్న కిషోర్ అనే ప్రవాస భారతీయుడిని అదృష్టం వరించింది. ఆయన ఏకంగా 5 మిలియన్ దిర్హమ్‌ల (సుమారు రూ. 13 కోట్లు) లాటరీ గెలుచుకున్నారు. యూఏఈ లాటరీలో రెండో బహుమతిని ఆయన సొంతం చేసుకున్నారు.



వివరాల్లోకి వెళితే.. అక్టోబర్ 3న యూఏఈ లాటరీ నిర్వాహకులు డ్రా తీశారు. ఈ డ్రాలో కిషోర్ కొనుగోలు చేసిన టికెట్‌కు రెండో బహుమతి దక్కింది. ఆయన అధికారిక వెబ్‌సైట్ ద్వారా 50 దిర్హమ్‌లు (సుమారు రూ. 1300) వెచ్చించి ఈ టికెట్‌ను కొనుగోలు చేశారు. లాటరీ ఫలితాలు వెలువడిన తర్వాత, విజేతల జాబితాలో తన పేరు చూసి మొదట నమ్మలేకపోయానని కిషోర్ తెలిపారు. ఆ తర్వాత తన వద్ద ఉన్న టికెట్ నంబర్‌తో సరిచూసుకుని, విజేతను తానేనని నిర్ధారించుకున్నట్లు ఆనందం వ్యక్తం చేశారు. ఈ లాటరీ డ్రాలో 30 మిలియన్ దిర్హమ్‌ల (సుమారు రూ. 78 కోట్లు) భారీ జాక్‌పాట్‌ను ఎవరూ గెలుచుకోలేదని నిర్వాహకులు తెలిపారు. కిషోర్ లాటరీ గెలిచిన విషయాన్ని యూఏఈ లాటరీ నిర్వాహకులు అధికారికంగా ప్రకటించారు. ఒక్క లాటరీ టికెట్‌తో రాత్రికి రాత్రే కోటీశ్వరుడైన కిషోర్‌కు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

# మోగిన ఎన్నికల నగారా

-మొదటిపేజీ తరువాయి
పురపాలక (మున్సిపల్) ఎన్నికల షెడ్యూల్ : రాష్ట్రంలోని 13 మున్సిపల్ కార్పొరేషన్లు, 77 మున్సిపాల్టీలు, 10 నగర పంచాయతీలకు అక్టోబరు 28న పోలింగ్ నిర్వహించనున్నారు.
నామినేషన్ల దాఖలుకు తుది గడువు: అక్టోబరు 18
నామినేషన్ల పరిశీలన: అక్టోబరు 19
నామినేషన్ల ఉపసంహరణ: అక్టోబరు 21
పోలింగ్ తేదీ: అక్టోబరు 28
ఫలితాలు: అక్టోబరు 30
ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల షెడ్యూల్ : పరిషత్ పోరుకు సంబంధించి ఈ నెల 19వ తేదీన నోటిఫికేషన్ విడుదల కానుంది. నవంబరు 3న పోలింగ్, 5న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.
ఎన్నికల నోటిఫికేషన్: అక్టోబరు 19
నామినేషన్ల దాఖలుకు తుది గడువు: అక్టోబరు 23
నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు: అక్టోబరు 27
పోలింగ్ తేదీ: నవంబరు 3
ఫలితాల వెల్లడి: నవంబరు 5
రాశీఘ్రీ దీశీంఎ జుశ్రీవఙ్ఆశీఅం 2026
మూడు విడతల్లో పంచాయతీల సమరం : గ్రామ పంచాయతీలకు 3 విడతల్లో ఎన్నికలు జరగనున్నాయి. నవంబరు 26, 29, డిసెంబరు 2వ తేదీల్లో పోలింగ్ నిర్వహించేలా ఏర్పాట్లు చేశారు.
మొదటి విడత :
నోటిఫికేషన్: నవంబరు 13
నామినేషన్ల దాఖలుకు తుది గడువు: నవంబరు 17
నామినేషన్ల ఉపసంహరణ గడువు: నవంబరు 21
పోలింగ్ తేదీ: నవంబరు 26
రెండో విడత :
నోటిఫికేషన్: నవంబరు 18
నామినేషన్ల దాఖలుకు తుది గడువు: నవంబరు 20
నామినేషన్ల ఉపసంహరణ గడువు: నవంబరు 24
పోలింగ్ తేదీ: నవంబరు 29
**మూడవ విడత :**
నోటిఫికేషన్: నవంబరు 19
నామినేషన్ల దాఖలుకు తుది గడువు: నవంబరు 23
నామినేషన్ల ఉపసంహరణ గడువు: నవంబరు 27
**పోలింగ్ తేదీ: డిసెంబరు 2**
మొత్తంగా ఈ రోజు నుంచి డిసెంబరు 2వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల హడావుడి ఉండనుంది. షెడ్యూల్ విడుదల కావడంతో ప్రధాన రాజకీయ పార్టీలు అప్రమత్తమయ్యాయి. అభ్యర్థుల ఎంపిక, ప్రచార వ్యూహాలపై కసరత్తులు చేస్తున్నాయి.

# పులివెందుల వైసీపీ అభ్యర్థి వైఎస్ ప్రమీల



**కడప :** ఆంధ్రప్రదేశ్‌లో మున్సిపల్ ఎన్నికల నగారా మోగిన వేళ, రాష్ట్రవ్యాప్తంగా అభ్యర్థుల ఎంపికలో ఆచితూచి అడుగులు వేస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి.. తన సొంత అడ్డా పులివెందులకు అభ్యర్థిని ఖరారు చేశారు. పులివెందుల మున్సిపల్ చైర్‌పర్సన్ వైయస్ఆర్‌సీపీ అభ్యర్థిగా వైఎస్ మనోహర్ రెడ్డి సతీమణి వైఎస్ ప్రమీలమ్మ పేరును జగన్ అధికారికంగా ప్రకటించారు. ఈ సారి కుటుంబసభ్యులకు కాకుండా బయట వారికి చాన్సిస్తారని ప్రచారం జరిగినా.. అలాంటి ధైర్యం చేయలేకపోయారు.మనోహర్ రెడ్డి దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి సోదరుడు మనోహర్ రెడ్డి.. జగన్‌కు బాబాయ్ వరుసవుతారు. అటు జగన్ సతీమణి వైఎస్ భారతిరెడ్డి వైపు నుంచి కూడా వీరికి బలమైన కుటుంబ బాంధవ్యాలు ఉన్నాయి. దాదాపు మూడు దశాబ్దాలుగా పులివెందుల స్థానిక రాజకీయాలు, గ్రామీణ పంచాయతీల నుంచి మున్సిపాలిటీ వరకు అంతా మనోహర్ రెడ్డి కనుసన్నల్లోనే నడిచేది. వైఎస్సార్ హయాం నుంచే స్థానిక సంస్థల పెత్తనాన్ని గుత్తాధిపత్యంగా నడిపిస్తున్న ఆయన.. జగన్ కేంప్ కార్యాలయం, భారతి వ్యవహారాల్లోనూ తెరవెనుక కీలక చక్రం తిప్పుతూ వచ్చారు.పులివెందుల పురపాలక సంఘం చరిత్రను తిరగేస్తే.. ఈ దంపతుల చేతుల్లోనే స్థానిక అధికారం దశాబ్దాలుగా బందీ అయిందన్నది బహిరంగ రహస్యం. గతంలోనూ వైఎస్ ప్రమీలమ్మ పులివెందుల మున్సిపల్ చైర్‌పర్సన్‌గా వ్యవహరించారు. భర్త మనోహర్ రెడ్డి చక్రం తిప్పుతుంటే, భార్య ప్రమీలమ్మ చైర్‌పర్సన్ కుర్చీలో కూర్చుని నామమాత్రపు పాలన సాగించేవారు. మున్సిపాలిటీలో పనుల కేటాయింపులు, స్థానిక కాంట్రాక్టులు, వార్డుల నిర్వహణ అన్నీ వీరి కనుసన్నల్లోనే సాగాయి . పులివెందుల మున్సిపాలిటీలో నిజమైన ప్రజాస్వామిక ప్రాతినిధ్యం గానీ, కొత్త నాయకత్వానికి అవకాశం గానీ దక్కలేదు. పార్టీలో ఏళ్ల తరబడి జెండాలు మోసి, కేసులు ఎదుర్కొన్న సామాన్య కిందిస్థాయి కార్యకర్తలకు ఎప్పుడూ కార్పొరేటర్ లేదా వార్డు మెంబర్ టికెట్లే మిగిలాయి తప్ప.. కీలకమైన చైర్‌పర్సన్ కుర్చీ మాత్రం మళ్లీ తిరిగి ప్రమీలమ్మ ముంగిట్లోనే వాలింది.కడప ఎంపీగా అవినాష్ రెడ్డి, అసెంబ్లీలో జగన్, ఇప్పుడు మున్సిపాలిటీలో బాబాయ్ భార్య ప్రమీలమ్మ.. ఇలా స్థానిక నుంచి పార్లమెంట్ దాకా అధికారం అంతా నాలుగు గోడల మధ్యే ఉండాలన్న జగన్ ఆధిపత్య మనస్తత్వాన్ని ఈ నిర్ణయం ప్రతిబింబిస్తోంది. గత సార్వత్రిక ఎన్నికల్లో పులివెందులలోనే మెజారిటీ గణనీయంగా తగ్గిపోయి సొంత గడ్డపైనే పట్టు సడలిన సంకేతాలు కనిపించినప్పటికీ.. జగన్ మాత్రం కనీస మార్పునకు సిద్ధపడలేదు.ఈ సారి ప్రత్యక్ష ఎన్నిక కావడంతో .. టీడీపీ బలమైన మహిళా అభ్యర్థిని నిలిపే అవకాశం ఉంది.

## విశాఖ మేయర్ పీఠంపై తెరపైకి
# బాలయ్య కూతురి పేరు



**విశాఖపట్నం :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో విశాఖపట్నం మేయర్ పదవికి ప్రత్యేక గుర్తింపు ఉంది. గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, నగర ప్రాధాన్యం, భారీ బడ్జెట్ కారణంగా ఈ పదవిని దక్కించుకోవాలని రాజకీయ నాయకులు ఆసక్తి చూపుతుంటారు. తాజాగా మేయర్ పదవికి మహిళా రిజర్వేషన్ ఖరారైనట్లు ప్రచారం జరగడంతో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. అధికార కూటమితో పాటు వైఎస్సార్‌సీపీ కూడా బలమైన అభ్యర్థుల కోసం అన్వేషిస్తున్నట్లు చర్చ సాగుతోంది. ముఖ్యంగా టీడీపీకి చెందిన ప్రముఖ కుటుంబాల మహిళల పేర్లు తెరపైకి రావడం ఆసక్తిని పెంచుతోంది.విశాఖ మేయర్ పదవి మరోసారి మహిళకు దక్కనుండటంతో మహిళా నాయకుల మధ్య పోటీ పెరిగే అవకాశం కనిపిస్తోంది. 2021లో జరిగిన మేయర్ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ తరపున బీసీ వర్గానికి చెందిన గొలగాని హరి వెంకట కుమారి బాధ్యతలు చేపట్టారు. ఇప్పుడు కూడా మహిళా అభ్యర్థికే అవకాశం ఉండటంతో పార్టీలు సామాజిక సమీకరణాలు, రాజకీయ బలాబలాలను పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉంది.
ఈ క్రమంలో నందమూరి తేజస్విని పేరు ప్రధానంగా వినిపిస్తోంది. ఆమె సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ రెండో కుమార్తె. విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్ సతీమణి కూడా. రాజకీయంగా ప్రభావం ఉన్న కుటుంబానికి చెందిన ఆమెను మేయర్ అభ్యర్థిగా నిలబెట్టవచ్చునే ప్రచారం సాగుతోంది. గతంలో భీమిలి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 2029 ఎన్నికల్లో పోటీ చేస్తారనే ఊహాగానాలు కూడా వినిపించాయి. అయితే మేయర్ పదవికి పోటీ చేసే విషయంలో ఆమె ఆసక్తి, పార్టీ నిర్ణయం ఏమిటన్నది ఇంకా స్పష్టతకు రాలేదు. ఆమె పేరు ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో చర్చకు పరిమితమైంది.మరోవైపు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ సతీమణి లావణ్య పేరు కూడా వినిపిస్తోంది. ఆమెకు అవకాశం దక్కుతుందా అన్నది ఆసక్తికరంగా మారింది. విశాఖ టీడీపీ అధ్యక్షుడు పట్టాభిరాం సతీమణి పేరును కూడా కొందరు ప్రస్తావిస్తున్నారు. జనసేన నుంచి పెద్దిశెట్టి ఉషశ్రీ, ఉత్తర నియోజకవర్గానికి చెందిన ఉషా కిరణ్ పేర్లు చర్చలో ఉన్నాయి. బీజేపీ నుంచి ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు కుటుంబానికి చెందిన మహిళ పోటీ చేస్తారా అన్నది కూడా రాజకీయ వర్గాల్లో ఆసక్తిని కలిగిస్తోంది.వైఎస్సార్‌సీపీ తరపున మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ సతీమణి బొత్స ఝాన్సీ పేరు వినిపిస్తున్నప్పటికీ, ఆమె పోటీపై స్పష్టత లేదు. పార్టీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు వరుదు కళ్యాణి పేరు కూడా ప్రచారంలో ఉంది. మాజీ ఎమ్మెల్యేల కుటుంబాల నుంచి కొత్త అభ్యర్థులు తెరపైకి వచ్చే అవకాశాలనూ కొట్టిపారేయలేం.మొత్తంగా విశాఖ మేయర్ పీఠం కోసం ప్రధాన పార్టీల్లో ఇప్పటి నుంచే కసరత్తు మొదలైనట్లు కనిపిస్తోంది. అయితే ప్రచారంలో ఉన్న పేర్లలో ఎవరికి పార్టీలు అవకాశం కల్పిస్తాయన్నది అధికారిక ప్రకటనల తర్వాతే తేలనుంది. సామాజిక సమీకరణాలు, రాజకీయ పలుకుబడి, స్థానిక నాయకుల మద్దతు ఈ ఎంపికలో కీలకంగా మారే అవకాశం ఉంది.

## ధర్మానకు శీల పరీక్ష.. !

**శ్రీకాకుళం :** ఉత్తరాంధ్ర జిల్లాల్లోని కీలకమైన శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వైసిపి ఏ విధంగా ముందుకు సాగుతుంది?. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏ విధంగా ఫలితాన్ని తెచ్చుకుంటుంది? అనేది ఆసక్తిగా మారింది. కీలక మైన నాయకుడిగా గుర్తింపు పొందిన ధర్మాన ప్రసాదరావుకు ఈ ఎన్నిక ఒకరకంగా శీల పరీక్ష పెడుతుందనే వాదన బలంగా వినిపిస్తోంది. ప్రధానంగా గత రెండున్నర ఏళ్ల కాలంలో వైసిపి తరఫున శ్రీకాకుళం కార్పొరేషన్ పరిధిలో పెద్దగా కార్యక్రమాలు ఏవి చేపట్టలేదు.కార్యకర్తలతో మాస్ స్పీచ్ ఒక్క కార్యక్రమంలో మాత్రమే ధర్మాన ప్రసాదరావు పాల్గొన్నప్పటికీ బలమైన ముద్రనైతే వేయలేకపోయారు. కానీ, పార్టీ పరంగా ధర్మాన తర్వాత ఇంకెవరూ లేరు అనే మాట వినిపిస్తున్న నేపథ్యంలో ఆయన శ్రీకాకుళం కార్పొరేషన్ పరిధిలో ఏ విధంగా పార్టీని గెలుపు దిశగా అడుగులు వేసేలా చేస్తారు అన్నది ప్రశ్న. ప్రధానంగా కూటమిక్కడ బలంగా పనిచేస్తుంది. శ్రీకాకుళం నియోజకవర్గ కావచ్చు శ్రీకాకుళం జిల్లాలో కావచ్చు మొత్తంగా టిడిపి జనసేన ల ప్రభావం భారీగా కనిపిస్తోంది. – ఈ క్రమంలో బలమైన కూటమి పక్షాలను ఎదుర్కొని ఇక్కడ వైసిపి పాగా వేయాలి అంటే ధర్మాన ఇంతకు నాలుగింతల కృషి చేయాల్సిన పరిస్థితి ఉంది. ఈ ఎన్నికల్లో ధర్మాన గెలుపు దిశగా అడుగులు వేస్తే తప్ప వచ్చే ఎన్నికల నాటికి ఆయన ఇమేజ్ బలపడడంతో పాటు ఆయన ఓటు బ్యాంకు పెరిగే అవకాశాలు కూడా తక్కువగానే ఉన్నాయని అంటున్నారు. ఇప్పటికిప్పుడు పరిస్థితిని చూస్తే కూటమికే శ్రీకాకుళం కార్పొరేషన్ పరిధిలో అనుకూలమైన వాతావరణం ఉంది. మాజీ ఎమ్మెల్యే గుండా లక్ష్మీదేవి కార్పొరేషన్ మేయర్ సీటు కోసం తీవ్ర స్థాయిలో ప్రయత్నం చేస్తున్నారు. దీనిని టిడిపికే కేటాయిస్తే గుండె లక్ష్మీదేవి విజయం సాధించడం సునాయాసం అవుతుంది అన్న వాదన కూడా వినిపిస్తోంది. ఇక వ్యక్తిగతంగా లక్ష్మీదేవికి ఉన్న మెజారిటీ మహిళా ఓటు బ్యాంకు మాజీ ఎమ్మెల్యేగా ఆమెకు ఉన్న గుర్తింపు కుటుంబ పరంగా ఉన్న ఇమేజ్ వంటివి కూడా కలిసి వస్తాయని అంటున్నారు. ఇవన్నీ దాటుకుని వైసీపీని ఇక్కడ గెలిపించడం కార్పొరేషన్ లో పాగా వేయటం అనేది ధర్మానకు శిల పరీక్షగా మారనుందని తెలుస్తోంది. మరి ఏం చేస్తారనేది చూడాలి.

## విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము



రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. అంతరాలయంలో పూజల అనంతరం అర్చకులు రాష్ట్రపతికి వేదాశీర్వచనం ఇచ్చారు. ఆలయ అధికారులు పట్టువస్త్రాలు, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు. ఇంద్రకీలాద్రికి చేరుకున్న రాష్ట్రపతికి హోంమంత్రి అనిత, ఎంపీ కేశినేని చిన్ని, ఛైర్మన్ రాధాకృష్ణ, ఈవో శీనా నాయక్ స్వాగతం పలికారు. క్యూలైన్లలోని భక్తులకు నమస్కారం చేస్తూ రాష్ట్రపతి ముందుకు సాగారు.
అంతకుముందు దిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో గన్నవరం విమానాశ్రయానికి రాష్ట్రపతి ముర్ము చేరుకున్నారు. గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, కేంద్ర మంత్రులు కమలేశ్ పాశ్వాన్, పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు లోకేశ్, అనిత, కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలశౌరి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తదితరులు స్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గంలో విజయవాడకు చేరుకున్నారు. రాష్ట్రపతి పర్యటన దృష్ట్యా అరగంటపాటు దర్శనాలు నిలిపివేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్రపతి పర్యటనకు సంబంధించి భద్రతా ఏర్పాట్లను ఆలయ అధికారులు పకడ్బందీగా చేపట్టారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము దర్శనం అనంతరం ఇంద్రకీలాద్రిపై సామాన్య భక్తులకు యథావిధిగా దర్శనాలు కల్పిస్తున్నారు.

**సరస్ మేళాలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము**

రేపు(15న) పున్నమి ఘాట్‌లో నిర్వహించే సరస్ మేళాలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ముఖ్యఅతిథిగా పాల్గొంటారు. అనంతరం స్వయం సహాయక సంఘాల మహిళలు, లఖ్‌పతి దీదీలతో కలిసి విందులో పాల్గొని మధ్యాహ్నం గన్నవరం విమానాశ్రయం నుంచి దిల్లీకి తిరుగు ప్రయాణమవుతారు. రాష్ట్రపతి పర్యటనలో ఎలాంటి లోపాలకు తావులేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని సీఎస్ సాయిప్రసాద్ ఆదేశించారు. అలాగే 14, 15 తేదీల్లో రాష్ట్రపతి పర్యటన సందర్భంగా ప్రోటోకాల్ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని, నిమిషాల వారీగా నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు సకాలంలో పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

**వైభవంగా శరన్నవరాత్రి మహోత్సవాలు**

మరోవైపు ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. నాలుగో రోజు శ్రీమహా చండీదేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇస్తున్నారు. దేవతల కార్యసిద్ధి, దుష్టశిక్షణ, శిష్టరక్షణ కోసం మహాలక్ష్మీ, మహాకాళీ, మహాసరస్వతీ కలిసిన త్రిశక్తి స్వరూపిణిగా మహాచండీ అమ్మవారు ఉద్భవించింది. ఈ అమ్మవారిలో అనేకమంది దేవతలు కొలువై ఉన్నారు. మహాచండీ రూపంలోని దుర్గమ్మను ప్రార్థిస్తే సర్వదేవతలను ప్రార్థించినట్టేనని భక్తుల ప్రగాఢ విశ్వాసం. అమ్మవారి అనుగ్రహం వల్ల విద్య, కీర్తి, సంపదలు లభించి శత్రువులు మిత్రులుగా మారతారు. భక్తుల సంకల్పాలు నెరవేరి విజయం సిద్ధిస్తుంది. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు తెల్లవారుజాము నుంచే భారీ సంఖ్యలో తరలివస్తున్నారు.

## 2,721 ఉపాధ్యాయ పోస్టులతో నోటిఫికేషన్ విడుదల



-మొదటిపేజీ తరువాయి
సిలబస్‌ను ఇప్పటికే వ2ంం౨.ఖజూ౨టంం.అఅ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచామని నవంబర్ 3 లోగా పూర్తి స్థాయి నోటిఫికేషన్ విడుదల చేస్తామని తెలిపారు. ఉపాధ్యాయ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

**జాబ్ క్యాలెండర్ ప్రకారం**

ఏటా డీఎస్సీ ప్రకటిస్తామని ఇచ్చిన హామీలో భాగంగా మంగళవారం రాత్రి డీఎస్సీ ప్రాథమిక (షార్ట్) నోటిఫికేషన్‌ను ప్రభుత్వం విడుదల చేసింది. ప్రభుత్వ, జిల్లా, మండల పరిషత్, పురపాలక పాఠశాలల్లో 2,111 ప్రత్యేక ఉపాధ్యాయ పోస్టులు 350, సొసైటీల్లో ప్రిన్సిపల్, పీజీటీ, టీజీటీ, పీడీ, పీఈటీ పోస్టులు 260 కలిపి మొత్తం 2,721 ఉద్యోగాల భర్తీకి మూడు వేర్వేరు నోటిఫికేషన్లు విడుదల చేసింది. నవంబరు 3 నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరిస్తారు. దరఖాస్తుల స్వీకరణకు ముందే పాఠశాల విద్యాశాఖ పూర్తి స్థాయి నోటిఫికేషన్ విడుదల చేస్తుంది. ఇందులో ఖాళీలు, రిజర్వేషన్లు, అర్హతల పూర్తి వివరాలను ప్రకటిస్తుంది. సాధారణ పోస్టులతో పాటు ఈసారి ప్రత్యేక విద్య టీచర్ ఖాళీలను భర్తీ చేయనున్నారు. మొదట ప్రకటించిన జాబ్ క్యాలెండర్ ప్రకారం ఈ నెల 15న నోటిఫికేషన్ విడుదల చేయాల్సి ఉండగా స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదలవుతున్నందున రెండు రోజులు ముందుగానే ప్రాథమిక నోటిఫికేషన్‌ను ప్రభుత్వం విడుదల చేసింది.

**కర్నూలులో 404 ఖాళీలు**

సాధారణ, ప్రత్యేక ఉపాధ్యాయ పోస్టులతో కలిపి అత్యధికంగా కర్నూలు జిల్లాలో 404 ఖాళీలు ఉన్నాయి. ఆ తర్వాత ప్రకాశంలో 291, వైఎస్సార్ కడపలో 227 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయనున్నారు. అత్యల్పంగా పార్వతీపురం మన్యంలో 15, విజయనగరంలో 18, పశ్చిమగోదావరిలో 20 పోస్టులు ఉన్నాయి.
సొసైటీలు, ఇతర యాజమాన్యాల్లో మొత్తం 260 పోస్టులున్నాయి. అందులో సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ విద్యా సంస్థల సొసైటీలో ఉన్నవి 85 ఖాళీలు.
ప్రిన్సిపల్ పోస్టులు మల్టీ జోన్ కాగా పీజీటీ, టీజీటీ జోనల్ పోస్టులు. ఆదర్శ పాఠశాలల్లో టీజీటీ పోస్టులను జోన్ పరిధి పోస్టులుగా ఇటీవల స్థానిక కేడర్‌లో ప్రభుత్వం పేర్కొంది.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ధర్మానికి కట్టుబడి టికెట్ల సర్దుబాటు చేసుకోవాలి





**పోలవరం నియోజవర్గ ఇంచార్జ్ బోరగం శ్రీనివాసులు**
**రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ డైరెక్టర్, కొవ్వాసు జగదీశ్వరి**

**పోలవరం మీ వార్త అక్టోబర్ 14**పోలవరం తెలుగుదేశం పార్టీ మండల కార్యాలయంలో పోలవరం నియోజవర్గ ఇంచార్జ్ బోరగం శ్రీనివాసులు అధ్యక్షతన టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు మంగిన వెంకట రమణ ఆధ్వర్యంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో టికెట్ల సర్దుబాటు, అభ్యర్థుల ఎంపిక తదితర అంశాలపై నాయకులు చర్చించారు. ఈ సమావేశంలో ఏపీ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ డైరెక్టర్, పోలవరం నియోజకవర్గ టీడీపీ నాయకురాలు కొవ్వాసు జగదీశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగదీశ్వరి మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీల నాయకులు సమన్వయంతో ముందుకు సాగాలని, టికెట్ల సర్దుబాటులో పరస్పర అభిప్రాయాలకు గౌరవం ఇవ్వాలని సూచించారు. కూటమి ఐక్యతను కాపాడుకుంటూ, పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని, ఎన్నికల్లో కూటమి విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలని ఆమె పిలుపునిచ్చారు. నాయకుల మధ్య సమన్వయం, కార్యకర్తల ఐక్యతతో స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించవచ్చని జగదీశ్వరి పేర్కొన్నారు. ఈ సమావేశంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బస్సులో 20 లక్షల విలువ గల బంగారు ఆభరణాల చోరీ చేసిన మహిళ అరెస్ట్

**పాయకరావుపేట, మీ వార్త ప్రతినిధి,అక్టోబరు 14 :** ఆర్టీసీ బస్సులో రూ.20 లక్షల విలువైన 147.5 గ్రాముల బంగారు ఆభరణాలను చోరీ చేసిన మహిళను పాయకరావుపేట పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. నిందితురాలు గొల్ల కోటి నూక పావనిని తాండవ జంక్షన్ వద్ద అదుపులోకి తీసుకుని, ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు నర్సీపట్నం డీఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. అనంతరం ఆమెను ఎలమంచిలి కోర్టులో హాజరుపరిచినట్లు వెల్లడించారు. ఈ ఏడాది ఆగస్టు 31న పాయకరావుపేట ఆర్టీసీ కాంప్లెక్స్‌లో సేనాపతి అనంత అనే మహిళ బస్సు ఎక్కే సమయంలో ఆమె హ్యాండ్‌బ్యాగ్‌లోని నల్లపూసలు, నక్లెస్ తదితర బంగారు ఆభరణాలు చోరీకి గురయ్యాయి. బాధితురాలి ఫిర్యాదుతో సెప్టెంబర్ 3న కేసు నమోదు చేసిన పోలీసులు సీసీటీవీ ఫుటేజీ, కాల్ డేటా, టవర్ డంప్ వివరాల ఆధారంగా దర్యాప్తు చేపట్టి నిందితురాలిని గుర్తించారు.చోరీ చేసిన ఆభరణాలను తుని గోల్డ్ మార్కెట్‌లో విక్రయించేందుకు వెళుతుండగా పావనిని అరెస్టు చేసినట్లు డీఎస్పీ వివరించారు. కేసు ఛేదనలో ప్రతిభ కనబరిచిన సీఐ వినోద్ కుమార్, ఎస్సై మహమ్మద్ అలీ షరీఫ్, హెడ్ కానిస్టేబుల్ వి. శ్రీనివాసరావు, కానిస్టేబుల్ పి. సతీష్, మహిళా కానిస్టేబుళ్లు లావణ్య, విజయలను ఆయన అభినందించారు.




# హింసాయుత సమాజానికి బౌద్ధ ధర్మమే శరణ్యం

**అంబేద్కర్ బౌద్ధ స్వీకరణ దినోత్సవ సమావేశం**

**జంగారెడ్డిగూడెం, అక్టోబర్ 14 ( మీ వార్త ప్రతినిధి ):** నేటి హింసాయుత, అస్తవ్యస్త సమాజానికి బౌద్ధ ధర్మమే శరణ్యమని భారతీయ బౌద్ధ మహాసభ (బీఎస్ఐ) రాష్ట్ర అధ్యక్షుడు బేతాళ సుదర్శన్ అన్నారు. బోధిసత్వ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బౌద్ధ ధర్మ స్వీకరణ సందర్భంగా జంగారెడ్డిగూడెంలో నిర్వహించిన బౌద్ధ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశానికి బౌద్ధాచార్యులు డాక్టర్ అలుగు ఆనందశేఖర్ అధ్యక్షత వహించారు.
ఈ సందర్భంగా బేతాళ సుదర్శన్ మాట్లాడుతూ ప్రపంచ ఆధ్యాత్మిక చరిత్రలో 1956 అక్టోబర్ 14వ తేదీకి ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. అంబేద్కర్ బౌద్ధ ధర్మాన్ని స్వీకరించిన సందర్భంలో పాల్గొన్న వారి సంఖ్యపై చరిత్రకారులు పేర్కొన్న గణాంకాల కంటే ఎక్కువ మంది హాజరయ్యారని, ప్రత్యక్ష సాక్షుల కథనాలు, పరిశోధనాత్మక వివరాలను ఉటంకిస్తూ పది లక్షల మందికి పైగా పాల్గొన్నారని వివరించారు.
బౌద్ధ ధర్మంలో జ్ఞానానికి, మానవత్వానికి, భౌతిక జీవితానికి సంబంధించిన అంశాలకే ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు. దేవుడి పేరుతో ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక దోపిడీకి బౌద్ధ ధర్మంలో స్థానం లేదని స్పష్టం చేశారు. మానవ సమానత్వం, జ్ఞానం, మానవీయ విలువలను పెంపొందించడంలో బౌద్ధ ధర్మం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు.
ఈ కార్యక్రమంలో డాక్టర్ సుబ్బారావు, మల్లవరపు సత్యనారాయణ, బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు సిర్రా భరత్, కలపాల రాజకుమార్, బ్యాటరీ నాగు, శివకుమార్, మొల్ల సురేష్, కోటినిస్, సత్యనారాయణ, దావీదు, గంటా రామారావు తదితరులు పాల్గొని ప్రసంగించారు. సమావేశానికి ముందు డాక్టర్ బీఆర్ అంబేద్కర్, గౌతమ బుద్ధుడు, మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలకు పూలాభిషేకం చేసి ఘనంగా నివాళు లర్పించారు.




# స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ రిజర్వేషన్ల విషయంలో అన్యాయం జరిగింది--- దళిత సంఘాల జేఏసీ

**రాజోలు, అక్టోబర్ 14 ( మీ వార్త విలేఖరి):** స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ రిజర్వేషన్ల అమలు విషయంలో ఎస్సీ సామాజిక వర్గానికి తీవ్ర అన్యాయం జరిగిందని దళిత సంఘాల జేఏసీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లా రాజోలు పట్టణంలో బుధవారం దళిత సంఘాల జేఏసీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజ్యాంగ బద్ధంగా ఎస్సీలకు రావాల్సిన సీట్లు కేటాయింపు జరగలేదన్నారు. రాజోలు నియోజకవర్గంలో ఒక్క జెడ్పిటిసి సీటుతో పాటుగా ఒక్క ఎంపీపీ సీటు కూడా ఎస్సీ రిజర్వు కాకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నట్లు జేఏసీ నాయకులు తెలిపారు. రాజోలు నియోజకవర్గంలో 7 గ్రామాలు ఉన్న మామిడికుదురు మండలం ఒక్కటే ఎస్సీ మహిళ కు రిజర్వు అయ్యిందని, మిగిలిన మూడు మండలాల జెడ్పిటిసి, నాలుగు మండలాల ఎంపీపీ స్థానాల్లో ఒకటి కూడా రిజర్వు కాకపోవడంతో ఎస్సీ సామాజిక వర్గాన్ని ఉద్దేశ్యపూర్వకంగా రాజకీయంగా అణిచివేయ్యాలనేది దుర్మార్గమన్నారు. ఈ విషయంపై జాడ శ్రవణ్ కుమార్ హైకోర్టులో తన వాదనలు వినిపిస్తున్నారని, దీనిపై కోర్టు తగిన న్యాయం చేస్తుందని జేఏసీ నాయకులు ఆశాభావం వ్యక్తం చేసారు.రాజోలు నియోజకవర్గంలో జనరల్ కాబడిన స్థానాల్లో ఎస్సీ సామాజిక వర్గాన్ని కూడా ఎన్నికల రేసులో నిలుపుతామని ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు దేవ రాజేంద్రప్రసాద్, తోటే ప్రతాప్, బత్తుల మురళీకృష్ణ, చిలకపాటి శ్రీధర్, లిఖితపూడి బుజ్జి, బొడ్డపల్లి ప్రసాద్, కాకర విశ్వనాధం, బత్తుల సరస్వతీరావు తదితరులు పాల్గొన్నారు.



## 51 మంది లబ్ధిదారులకు రూ.34 లక్షల విలువైన చెక్కుల పంపిణీ చేసిన--- ఎమ్మెల్యే దేవ వరప్రసాద్



**రాజోలు అక్టోబర్ 14 ( మీ వార్త విలేఖరి)** రాజోలు నియోజకవర్గంలోని 51 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.34 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి (జవీ=ఖీ) చెక్కులను విశ్వేశ్వరాయపురం క్యాంపు కార్యాలయం నందు నందు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగకరంగా నిలుస్తోందన్నారు. అర్హులైన ప్రతి బాధిత కుటుంబానికి ప్రభుత్వం అందించే ఈ సహాయాన్ని త్వరితగతిన అందించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని తెలిపారు. ఇప్పటివరకు 1622 మంది బాధిత కుటుంబాలకు 11.13 కోట్ల ఆర్థిక సాయాన్ని గత రెండున్నర సంవత్సరాలలో 35 విడతలుగా అందించినట్లు తెలిపారు. ప్రజల సంక్షేమాన్ని అత్యున్నత ప్రాధాన్యతగా తీసుకుని ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదలకు అండగా నిలుస్తున్న గౌరవ ముఖ్యమంత్రి గారికి మరియు గౌరవ ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారికి ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ దేవ వరప్రసాద్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## గుడిమెళ్ళంకలో 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన -- దేవ వరప్రసాద్



**రాజోలు అక్టోబర్ 14(మీ వార్త విలేఖరి)**గుడిమెళ్ళంక గ్రామంలో 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం పూర్తయితే పరిసర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా మరింత మెరుగుపడటంతో పాటు, తక్కువ వోల్టేజీ సమస్యలు తగ్గి, రైతులకు, గృహ వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ప్రజల విద్యుత్ అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వం అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## గూడూరు కంచకోడూరు గ్రామంలో వెటర్నరీ క్యాంప్



**గూడూరు అక్టోబర్ 14(మీ వార్త ప్రతినిధి)** కంచాకోడూరు గ్రామం లో పెడన మార్కెట్ యార్డ్ ఆధ్వర్యంలో వెటర్నరీ క్యాంప్ నిర్వహించడం జరిగింది. గూడూరు మండల పార్టీ అధ్యక్షులు గోపి నాగబాబు గారు. తోట వేణు గారు. మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శయన సోమయ్యగారు. బొర్రా శ్రీనుగారు. నీటి సంఘము అధ్యక్షులు కటకం నాగమల్లేశ్వరరావుగారు.కోళ్ల నాగ రాజుగారు మార్కెట్ యార్డ్ సిబ్బంది. మరియు గ్రామ రైతు లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో కంచాకోడూరు జనసేన నాయకులు పాల్గొన్నారు.

## విషయం: ?ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ చేతుల మీదుగా ప్రారంభమైన నూతన షాపింగ్ మాల్.



**ఏలూరు, అక్టోబర్ 14**: ఏలూరు నగరంలోని ఆర్ఆర్ పేటలో నూతనంగా నెలకొల్పిన "హ= షాపింగ్ మాల్" ను బుధవారం ఉదయం ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ ప్రారంభించారు. ఉదయం 10.30 గంటల సమయంలో ఆర్ఆర్ పేట వచ్చిన ఎంపీకి షాపింగ్ మాల్ అధిపతి గోపీనాథ్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. రిబ్బన్ కట్ చేసి షాపింగ్ మాల్ ను ప్రారంభించిన ఎంపీకి సంస్థ ప్రతినిధులు భవనం అంతా చూపిస్తూ వస్త్రాల సేకరణ, అమ్మకంలో తమ సంస్థ ప్రత్యేకతలను వివరించారు. నాణ్యమైన వస్త్రాలతో ప్రజల మన్ననలు పొందుతూ, సంస్థ మరింత అభివృద్ధి చెందాలని ఈ సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆకాంక్షించారు.

## విశ్వ హిందూ పరిషత్ -- కృష్ణా జిల్లా ఆధ్వర్యంలో రుద్రార్చన -- సింధూర కుంకుమార్చన





**పెడన అక్టోబర్ 13(మీ వార్త ప్రతినిధి)** భక్తి -- ధర్మం -- దేశభక్తి -- సామాజిక సమరసత -- లోకకల్యాణం,విశ్వ హిందూ పరిషత్ కృష్ణా జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించనున్న రుద్రార్చన -- సింధూర కుంకుమార్చన కార్యక్రమానికి భక్తులందరికీ హృదయపూర్వక ఆహ్వానం.తేదీ: 20-10-2026, మంగళవారంసమయం: ఉదయం 9:00 గంటలకుస్థలం: శ్రీ రామాలయం, చొరంపూడి గ్రామం, బంటుమిల్లి మండలం, కృష్ణా జిల్లా.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో మహిళలు, గ్రామ ప్రజలు, ధర్మాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందవలసిందిగా కోరుతున్నాము.మన సంకల్పం:దైవభక్తితో పాటు దేశభక్తిని పెంపొందిద్దాం. సనాతన ధర్మ పరిరక్షణకు కృషి చేద్దాం. సామాజిక సమరసతను బలోపేతం చేద్దాం. సర్వే జనాః సుఖినో భవంతు అనే సత్సంకల్పంతో లోకకల్యాణం కోసం ప్రార్థిద్దాం.వందేమాతరం -- జై శ్రీరామ్ ,విశ్వ హిందూ పరిషత్ -- కృష్ణా జిల్లా

## తల్లాడ సర్పంచ్ ఉప సర్పంచ్ లకు ధన్యవాదాలు..

వాలీబాల్ క్రీడాకారులు..



**తల్లాడ మీ వార్త ప్రతినిధి.14.10.2026** తల్లాడలో వాలీబాల్ క్రీడా మైదానానికి సంబంధించి క్రీడా ప్రాంగణానికి గ్రామపంచాయతీ తీర్మానం ఇస్తామని హామీ ఇచ్చిన తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు, ఉపసర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి లకు తల్లాడ వాలీబాల్ క్రీడాకారులు ధన్యవాదాలు తెలిపారు. వాలీబాల్ క్రీడా మైదానానికి పక్కన చిన్న వాటర్ ట్యాంక్ ఉండటంతో దానిని పగలకొట్టటం జరిగింది. మరలా దానిని యధావిధిగా వాటర్ ట్యాంకు కట్టిస్తామని సర్పంచ్ గారు హామీ ఇవ్వడం జరిగింది. ఈ క్రీడా ప్రాంగణానికి తొలినుంచి (ఫౌండేషన్ దగ్గరనుండి) ఉన్న చల్లా వెంకట్ గారికి సర్పంచ్, ఉప సర్పంచ్ ఈ విషయాన్ని తెలియజేశారు. క్రీడాకారులను గుర్తించి ఈ అవకాశం కల్పించినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ధారావత్ కృష్ణ, ఉపేందర్, గ్రౌండ్ ఇంచార్జ్ షేక్ మహారాజ్, మొక్క సైదులు, పెరిక శీను, యాసిన్ పాషా, తోట సంపత్, శివ,అజయ్, శ్రీరామ్ ఉపేందర్, హుస్సేన్,రవితేజ చక్రవర్తి నవీన్, తదితరులు ఉన్నారు.

## ఇందుర్తి బీసీ కాలనీలో నీటి సమస్యకు పరిష్కారం.. నూతన బోర్ మోటరు ఏర్పాటు...

మైసమ్మ గుడి స్థలాన్ని పరిశీలించిన సర్పంచ్ చింతపూల నరేందర్....



**చిగురుమామిడి అక్టోబర్ 13 (మీ వార్త విలేకరి)**:కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామపంచాయతీ పరిధిలోని ఐదో వార్డు బీసీ కాలనీ లో తాగునీటి సౌకర్యాన్ని మెరుగుపరిచే దిశగా నూతన బోర్ మోటరు ను ఏర్పాటు చేశారు. గ్రామ సర్పంచ్ చింతపూల నరేందర్ కొబ్బరికాయ కొట్టి మోటరూ ను ప్రారంభించారు.కాలనీవాసులకు నీటి ఇబ్బందులు తగ్గించి మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో చిగురుమామిడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అందే సురేష్,ఐదో వార్డు సభ్యుడు నడిగోట్టు కిరణ్ కుమార్, కాలనీవాసులు, యువకులు పాల్గొన్నారు.మోటర్ల ప్రారంభం అనంతరం కాలనీలోని మైసమ్మ గుడి స్థలాన్ని సర్పంచ్ చింతపూల నరేందర్ కాలనీ సభ్యులతో కలిసి పరిశీలించారు. ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, గుడి స్థలాన్ని అభివృద్ధి చేసుకునేందుకు అవసరమైన సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో తాగునీరు, పారిశుధ్యం, అభివృద్ధి వంటి స్థానిక అవసరాలను గుర్తించి, ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి పనులు చేపడతామని సర్పంచ్ పేర్కొన్నారు.

## హబ్సిగూడ డివిజన్ బీజేపీ అధ్యక్షుడిగా చింతకింది ప్రవీణ్ నియామకం

**పార్టీ బలోపేతానికి కృషి చేస్తా ప్రజా సమస్యలపై పోరాడతా: చింతకింది ప్రవీణ్**



**ఉప్పల్ :** హబ్సిగూడ డివిజన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడిగా చింతకింది ప్రవీణ్ నియమితుల య్యారు. తనపై నమ్మకంతో కీలక బాధ్యతను అప్పగించిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా చింతకింది ప్రవీణ్ మాట్లాడుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ హబ్సిగూడ డివిజన్లో బీజేపీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని, పార్టీ అధిష్ఠానం ఇచ్చే పిలుపు మేరకు నిర్వహించే కార్యక్రమాలను విజయవంతం చేస్తానని పేర్కొన్నారు.రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేస్తానని, తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటానని ఆయన వెల్లడించారు. పార్టీ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలను కలుపుకొని ముందుకు సాగుతానని స్పష్టం చేశారు.తన నియామకానికి

## పోలింగ్ కేంద్రాలపై ఇంజినీరింగ్ సిబ్బందితో మున్సిపల్ కమిషనర్ సమీక్ష



**తాడేపల్లిగూడెం అక్టోబర్ 14 (మీ వార్త ప్రతినిధి)** తాడేపల్లిగూడెం పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఎం. యేసుబాబు ఇంజినీరింగ్ విభాగ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. రాబోయే ఎన్నికల నేపథ్యంలో పట్టణంలోని పోలింగ్ కేంద్రాలలో కల్పించాల్సిన కనీస సౌకర్యాలపై చర్చించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో తాగునీరు, విద్యుత్, ర్యాంపులు, మరుగుదొడ్లు, వాష్ రూమ్ లు తదితర సౌకర్యాలు తప్పనిసరిగా ఉండేలా చూడాలని కమిషనర్ ఆదేశించారు. అన్ని పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి, అవసరమైన మరమ్మతులు, ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలని ఇంజినీరింగ్ సిబ్బందిని ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఇంజనీర్ వై. వెంకటరమణ, డిప్యూటీ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు, ఇంజినీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## కృత్తివెన్ను విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్ను ప్రారంభం

పెడన శాసనసభ్యులు శ్రీ కాగిత కృష్ణ ప్రసాద్



**పెడన అక్టోబర్ 13(మీ వార్త ప్రతినిధి)** కృత్తివెన్ను మండలం, చిన్నపాండ్రక పంచాయతీలో రూ.36 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్ను పెడన శాసనసభ్యులు శ్రీ కాగిత కృష్ణ ప్రసాద్ ప్రారంభించారు.గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన ప్రాథమిక వైద్య సేవలను మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో నిర్మించిన ఈ విలేజ్ హెల్త్ క్లినిక్ ద్వారా చిన్నపాండ్రకతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి.ప్రజారోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ, గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సదుపాయాలను మెరుగుపరచడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం.

## టీడీపీ ఇంచార్జ్ బొరగం శ్రీనివాసులు చేతుల మీదుగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ...



**పోలవరం మీ వార్త అక్టోబర్ 14** పోలవరం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ బొరగం శ్రీనివాసులు చేతుల మీదుగా బుట్టాయగూడెం మండలం, బుసరాజపల్లిలోని నియోజకవర్గ క్యాంప్ కార్యాలయంలో వివిధ మండలాలకు చెందిన 34 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందిన పేద కుటుంబాలకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం ఈ సహాయాన్ని అందించిందని, బాధితులు ఈ ఆర్థిక సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు.ఈ 34 మంది లబ్ధిదారులకు 12,43,000/- రూపాయల చెక్కులను పంపిణీ చేయుటకు జరిగింది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మొగపర్తి సోంబాబు, పారేపల్లి రామారావు,జిల్లా రైతు సంఘం కార్యదర్శి గద్దె అబ్బులు,యూనిట్ ఇంచార్జ్ ఆలపాటి పణికిశోర్, ఐటీడీపి నియోజకవర్గం అధ్యక్షులు పఠాన్ రసూల్ ఖాన్,జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ మనెల్లి బాలు,పాదం. హేమ హరి స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థలు ఎన్నికలకు కలిసికట్టుగా పని చేయాలి ---బోన నాగేశ్వరరావు




**మామిడికుదురు అక్టోబర్ 14( మీ వార్త విలేఖరి రవి)** తెలుగుదేశం పార్టీ ఆదేశాలమేరకు మీటింగ్ ఏర్పాటు చేయడమైనది. ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలను కలిసికట్టుగా కూటమి ధర్మాన్ని పాటిస్తూ ప్రతి వ్యక్తిని గెలిపించుకునేలా తీర్మానించడమైనది. అలాగే మామిడికుదురు జడ్పీటీసీ (రాజ మహిళ)అయినందున చుట్టుగుళ్ళ దుర్గమతి గారు (ఎ/శీ కిషోర్ ) అవకాశం ఇవ్వవలసినదిగా కోరడమైనది. మరియు నగరం గ్రామం నుండి జాలేం సుబ్బారావు గారి సోదరి, మాజీ సర్పంచ్ రమణ కుమారి గారిని సుచిశీచడం (అడగడం) జరిగినది. మరియు వీప్రా దీజ +వఅవతీఖశ్రీ అయినందువలన ఆ పదవి ఆశిస్తున్నట్లు గత 5సంవత్సరాలు మండల పార్టీ అధ్యక్షులుగా పనిచేసిన మెల్లేటి శ్రీనివాస్ గారు కోరడం జరిగినది. ఈ ఇరువురి అభ్యర్థలను అధిష్టానం దృష్టికి తీసుకుని వెళ్తామని వారికి సూచించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు/గుత్తుల సాయి గారు రావడం జరిగినది. రాష్ట్రకాపు కార్పొరేషన్ డైరెక్టర్ సుధా బాబ్జి గారు, జిల్లా ఉపాధ్యక్షులు మెల్లేటి శ్రీనివాస్ గారు, జిల్లా కార్యదర్శి చుట్టుగుళ్ళ దుర్గవతి మరియు కూటమి నాయకులు హాజరవడం జరిగినది.

## పెడన ఎంపీపీ అభ్యర్థిగా గరికిపాటి రామానాయుడు

నిర్ణయించిన ఉప్పాల రాము.



**పెడన అక్టోబర్ 14 (మీ వార్త ప్రతినిధి)** పెడన మండల పరిషత్తు అధ్యక్ష పదవికి వైసిపి అభ్యర్థిగా గరికిపాటి రామానాయుడు పేరు ఖరారు అయింది. బుధవారం నాడు స్థానిక వైసీపీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో రామానాయుడుని అభ్యర్థిగా వైసిపి నియోజకవర్గ ఇన్చార్జి ఉప్పాల రాము నిర్ణయించారు. పెడన మండలంలోని పెనుమల్లి గ్రామానికి చెందిన రామానాయుడు ప్రస్తుతం పార్టీకి సంబంధించి జిల్లా అధికార ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారు. గత ఐదు సంవత్సరాలుగా పెనుమల్లి గ్రామ సర్పంచ్ గా కూడా పనిచేశారు. ఆయన సతీమణి చారుమతి మార్కెట్ యార్డు చైర్మన్ గా పనిచేసిన సంగతి తెలిసిందే. ఆది నుంచి వారిది కాంగ్రెస్ కుటుంబం. రామానాయుడు వైసీపీ ఆవిర్భావం నుంచి క్రియాశీలకంగా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. రామానాయుడిని పార్టీకి సంబంధించిన పలువురు నాయకులు అభినందించారు.

## ముదినేపల్లి ఎస్సైగా సూర్యశ్రీనివాస్ బాధ్యతలు




**గుడివాడ అక్టోబర్ 13 (మీ వార్త ప్రతినిధి)** ముదినేపల్లి స్టేషన్ హౌజ్ ఆఫీసర్ గా టీ. సూర్యశ్రీనివాస్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. చిలకల్లు ఎస్సైగా పనిచేస్తున్న ఆయన బదిలీపై ఇక్కడకు వచ్చారు. బాధ్యతలు చేపట్టిన ఆయనకు స్టేషన్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## రూ.19 కోట్ల( హెచ్ఏఎం) నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే రోషన్ కుమార్



జంగారెడ్డిగూడెం పట్టణంలో రూ.19 కోట్ల హైబ్రిడ్ యాన్యూటి మోడల్ నిధులతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులు, సీసీ రోడ్ల నిర్మాణానికి చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ శంకుస్థాపన చేశారు.
ఈ కార్యక్రమం ఆద్యంతం కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఆడపడుచులు, యువత ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు. ప్రజల మధ్య ఆప్యాయంగా గడుపుతూ, పట్టణ అభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాల్లో శాసనసభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో రెండున్నరేళ్ల కూటమి పాలనలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ, ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల గురించి తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్



**జంగారెడ్డిగూడెం, అక్టోబర్ 14 ( మీ వార్త ప్రతినిధి ):**దసరా శరన్నవరాత్రుల పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని పలు అమ్మవారి ఆలయాలను సందర్శించి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ దుర్గమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వంపై అమ్మవారి కృపాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని, రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. ముఖ్యంగా నియోజకవర్గ ప్రజలందరూ అమ్మవారి ఆశీస్సులతో సుఖశాంతులతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని ప్రత్యేక పూజలు సమర్పించారు.

## అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా కప్పలదొడ్డిలో అవగాహన కార్యక్రమం.




**గూడూరు అక్టోబర్ 13(మీ వార్త ప్రతినిధి)** అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా కృష్ణా జిల్లా, గూడూరు మండలం, కప్పలదొడ్డి గ్రామంలో గ్రామ ప్రజలకు మరియు కిశోరీ బాలికలకు అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి ఎస్. వరలక్ష్మి హాజరై, బాలికల చదువు ప్రాముఖ్యత, వారికి ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలు, చట్టపరమైన హక్కులు, బాల్య వివాహాల నివారణ, పోక్సో చట్టం, మరియు సమాజంలో ఆడపిల్లలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరంగా మాట్లాడారు.బాలికలు చదువులో రాణించి, ఆత్మవిశ్వాసంతో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, తల్లిదండ్రులు ఆడపిల్లల చదువుకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మచిలీపట్నం,సి డి పి ఓ శ్రీమతి గ్లోరీ , జిల్లా బాలల పరిరక్షణ అధికారి శ్రీ కిషోర్ , చైల్డ్ లైన్ కో-ఆర్డినేటర్ శ్రీ నాగరాజు , న్యాయవాదులు, డి సి పి యు సిబ్బంది, చైల్డ్ లైన్ సిబ్బంది,

# పోలవరం పోలీసుల దాడిలో 35 లీటర్ల నాటు సారా స్వాధీనం

పోలవరం ఎస్సై పి అప్పారావు

**పోలవరం మీ వార్త అక్టోబర్ 14** నాటు సారా అక్రమ తయారీ, నిల్వ, విక్రయాలపై పోలవరం పోలీసులు ప్రత్యేక దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 35 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకుని, ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు.పోలవరం మండలం జిల్లెళ్లగూడెం పంచాయతీ పరిధిలోని పాత కుంకల గ్రామంలో పోలీసులు ఈ దాడులు నిర్వహించారు. కలుం విష్ణు తేజ (28) నాటు సారా విక్రయిస్తుండగా పట్టుకుని, అతని వద్ద నుంచి సారాను స్వాధీనం చేసుకున్నారు.విచారణలో ఉదతపల్లికి చెందిన మడకం ప్రకాష్ వద్ద నాటు సారా కొనుగోలు చేసినట్లు వెల్లడైంది. నిందితుడు పరారీలో ఉండటంతో అతని కోసం పోలీసులు గాలిస్తున్నారు.ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివకిషోర్ ఆదేశాల మేరకు, పోలవరం డీఎస్పీ యు. రవిచంద్ర సూచనలతో సీఐ బి. కృష్ణకుమార్ ఆధ్వర్యంలో



ఈ దాడులు నిర్వహించారు.నాటు సారా అక్రమ కార్యకలాపాలపై నిరంతర దాడులు కొనసాగిస్తామని పోలీసులు హెచ్చరించారు. గ్రామాల్లో నాటు సారా తయారీ, నిల్వ, విక్రయాల సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ దాడిలో వి ఆర్ ఓ బాపిరాజు కానిస్టేబుల్ కారం. మురళి కొవ్వాసు నరేష్ వీఆర్ ఏ శేఖర్ ఉన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు

షర్మిల,నవీన్ ల వివాహ వేడుకకు హాజరై అక్షింతలు వేసి దీవెనలు.

హైదరాబాదులో ఘనంగా జరిగిన షర్మిల,నవీన్ ల వివాహ వేడుక

**తల్లాడ మీ వార్త ప్రతినిధి.14.10.2026**
తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు అన్నారుగూడెం గ్రామ సర్పంచ్ గొడ్ల ప్రభాకర్ అన్నయ్య కూతురు గొడ్ల రవి నాగేంద్ర దంపతుల ప్రథమ కుమార్తె వివాహ వేడుకకు బుధవారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. షర్మిల వివాహం రంగారెడ్డి జిల్లాకు చెందిన నవీన్‌తో బుధవారం కందుకూరు మండలంలోని టంకం రామ్ రెడ్డి ఫంక్షన్



హాల్‌లో బంధుమిత్రులు, కుటుంబ సభ్యుల సమక్షంలో వైభవంగా జరిగింది.ఈ వివాహ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు నూతన వధూవరులు షర్మిల,నవీన్‌లకు అక్షింతలు వేసి,వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించి,వివాహ వేడుకలో పాల్గొని సందడి చేశారు.ఈ కార్యక్రమంలో అన్నారుగూడెం గ్రామ సర్పంచ్ గొడ్ల ప్రభాకర్,ఉపసర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు,వార్డు సభ్యులు సూదా హనుమంతరావు, సర్పంచ్ సతీమణి జ్యోతి,నాయకులు మారెళ్ల దేవేందర్,గొడ్ల సాల్మన్,ప్రసన్న కుమార్,రంజిత్ కుమార్ తదితరులు పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

# దొంగ వరి సమస్యతో రైతులకు తీవ్ర నష్టం





**తల్లాడ మీ వార్త ప్రతినిధి.14.10.2026**
తల్లాడ మండలంలో వేలాది ఎకరాల్లో విస్తరిస్తున్న కలుపు సమస్యరైతు పొలాన్ని పరిశీలించిన ఖఎఖ ప్రోగ్రాం ఇన్‌చార్జ్ డా. టి. పావని, వ్యవసాయ అధికారి తాజుద్దీన్ అన్నారుగూడెం: తల్లాడ మండలంలో వరి రైతులకు తీవ్ర ఇబ్బందిగా మారిన దొంగ వరి సమస్యపై వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారు. అన్నారుగూడెం గ్రామానికి చెందిన రైతు ఆపతి వెంకట రామారావు వ్యవసాయ క్షేత్రాన్ని ఖఎఖ ప్రోగ్రాం ఇన్‌చార్జ్ శాస్త్రవేత్త డా. టి. పావని, తల్లాడ మండల వ్యవసాయ అధికారి తాజుద్దీన్ రైతులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులు తమ సమస్యలను అధికారులకు వివరించారు. తల్లాడ మండలంలో ఈ ఖరీఫ్ సీజన్‌లో ఎదజల్లే పద్ధతిలో సాగు చేసిన వరి పొలాల్లో, వరి మొక్కలను పోలిన దొంగ వరి కలుపు విపరీతంగా పెరిగి వేలాది ఎకరాల్లో రైతులకు తీవ్ర నష్టం కలిగిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కలుపు వరితో పాటు పెరుగుతుండటంతో పంట దిగుబడిపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని తెలిపారు.గత రెండు, మూడు సంవత్సరాలుగా దొంగ వరి నివారణకు లగాసి, రైస్టార్ వంటి ఖరీదైన కలుపు మందులను వినియోగిస్తున్నప్పటికీ ఆశించిన ఫలితాలు రావడం లేదని రైతులు పేర్కొన్నారు. ఈ సంవత్సరం కూడా సరైన సమయంలో మందులు పిచికారీ చేసినా కలుపు నివారణ కాకపోవడంతో పెట్టుబడి ఖర్చులు పెరిగి, రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని వివరించారు. ఇదే పరిస్థితి కొనసాగితే రాబోయే రోజుల్లో తల్లాడ మండలంలో వరి సాగు చేయడమే కష్టంగా మారే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఒకవైపు ఎరువులు, పురుగుమందులు, కూలీల ఖర్చులు పెరుగుతుండగా, మరోవైపు ఖరీదైన కలుపు మందులు వాడినా ప్రయోజనం లేకపోవడం రైతులకు తీవ్ర భారంగా మారిందన్నారు. ఈ సమస్యకు సకాలంలో శాస్త్రీయ పరిష్కారం లభించకపోతే రైతులు వరి సాగుపై ఆసక్తి కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. రైతుల సమస్యను పరిశీలించిన డా. టి. పావని మాట్లాడుతూ, కొన్ని కలుపు మొక్కల్లో మందులను తట్టుకునే నిరోధకత పెరగడం వల్ల ఆశించిన స్థాయిలో కలుపు నివారణ జరగకపోవచ్చని వివరించారు. ఈ సమస్యపై మరింత అధ్యయనం చేసేందుకు పొలాల నుంచి నమూనాలను సేకరించి పరిశీలనకు పంపిస్తామని, శాస్త్రీయ పరిశోధనల ఆధారంగా రైతులకు ఉపయోగపడే నివారణ పద్ధతులను సూచిస్తామని తెలిపారు.అవసరాన్ని బట్టి వచ్చే పంట కాలంలో నాటు పద్ధతిలో వరి సాగు చేయడం ద్వారా దొంగ వరి సమస్యను తగ్గించుకునే అవకాశాన్ని కూడా పరిశీలించాలని సూచించారు.తల్లాడ మండలంలో వేలాది ఎకరాల్లో రైతుల పంటలను దెబ్బతీస్తున్న దొంగ వరి సమస్యను వ్యవసాయ శాఖ, వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు ప్రత్యేక సమస్యగా గుర్తించి, శాశ్వత పరిష్కారం కోసం సమన్వయంతో కృషి చేయాలని రైతులు కోరుతున్నారు. రైతులు ఇప్పటికే పెట్టిన పెట్టుబడులు వృథా కాకుండా, భవిష్యత్తులోనూ వరి సాగును కొనసాగించగలిగేలా సమర్థవంతమైన కలుపు నివారణ పద్ధతులను గుర్తించి, క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు
ఈ వ్యవసాయ క్షేత్ర పరిశీలన పర్యటనలో అన్నారుగూడెం ఏఈఓ రవికుమార్ అన్నారుగూడెం గ్రామ రైతులు ఆపతి వెంకట రామారావు, గొర్ల మోహన రెడ్డి, జక్కంపూడి నాగేశ్వరరావు, దిగినేని సత్యనారాయణ ,శరబందా ,రాయప్ప, తొర్లపాటి ప్రకాశం, తదితర రైతులు పాల్గొన్నారు

# ఇంద్రకీలాద్రి దసరా ఉత్సవాలను రాష్ట్ర పండుగగా ప్రకటించాలి.

విశ్వహిందూ పరిషత్ కృష్ణాజిల్లా విభాగం,జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం ప్రభుత్వాన్ని కోరారు.

**విజయవాడ అక్టోబర్ 13(మీ వార్త ప్రతినిధి)** ఇంద్రకీలాద్రి దసరా ఉత్సవాలను మళ్లీ రాష్ట్ర పండుగగా ప్రకటించాలి. ప్రభుత్వమే ఉత్సవాల ఖర్చు భరించాలి.. ఆలయ ఆదాయం ఆలయ అభివృద్ధికే వినియోగించాలి.

సంప్రదాయ మార్గంలోని ఆక్రమణలు తొలగించాలి.. భక్తుల భద్రతకు శాశ్వత ప్రణాళిక రూపొందించాలి

మచిలీపట్నం: విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివారి దేవస్థానంలో నిర్వహించే శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను తిరిగి రాష్ట్ర పండుగగా ప్రకటించాలని విశ్వహిందూ పరిషత్ కృష్ణాజిల్లా విభాగం, మచిలీపట్నానికి చెందిన జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక లోఎన్ టి ఆర్ 202610059348 నంబరుతో ఫిర్యాదు చేయగా, దేవస్థానం కార్యనిర్వహణాధికారి కార్యాలయం నుంచి సమాధానం అందింది. గతంలో ఇంద్రకీలాద్రిపై జరిగే దసరా ఉత్సవాలను రాష్ట్ర పండుగగా నిర్వహించేవారని, ఆ సంప్రదాయాన్ని పునరుద్ధరిస్తూ ప్రభుత్వం ప్రత్యేక జీవో జారీ చేయాలని అర్జీదారు కోరారు. రాష్ట్ర పండుగగా శాశ్వత గుర్తింపు కల్పించి, ఉత్సవాల నిర్వహణకు అవసరమైన నిధులను ప్రభుత్వ బడ్జెట్ నుంచే కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. దసరా ఉత్సవాల సమయంలో భక్తుల రద్దీని నియంత్రించేందుకు పోలీసు శాఖ, ట్రాఫిక్ నిర్వహణ, పారిశుధ్యం, వైద్య సేవలు, అగ్నిమాపక, విద్యుత్ శాఖలు చేపట్టే పనులకు అయ్యే ఖర్చును దేవస్థానం హుండీ ఆదాయం నుంచి కాకుండా ప్రభుత్వమే భరించాలని పేర్కొన్నారు.

ఆలయ ఆదాయం ఆలయ అభివృద్ధికే వినియోగించాలి

హిందూ దేవాలయాల నుంచి కామన్ గుడ్ ఫండ్ రూపంలో నిధులు వసూలు చేస్తున్న నేపథ్యంలో, ప్రజా సేవలకు సంబంధించిన ఖర్చులను ప్రభుత్వమే భరించాలని సుబ్రహ్మణ్యం కోరారు. దేవాలయాల నుంచి వసూలు చేసిన కామన్ గుడ్ ఫండ్ మొత్తం ఎంత? ఆ నిధులను ఏయే కార్యక్రమాలకు ఖర్చు చేశారు? అనే వివరాలను ప్రతి సంవత్సరం ప్రభుత్వం ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. భక్తులు సమర్పించే కానుకలు, దేవస్థాన ఆదాయం ఆలయ అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, భక్తుల సంక్షేమానికి ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

సంప్రదాయ మార్గంలోని ఆక్రమణలు తొలగించాలి

ప్రకాశం బ్యారేజీ నుంచి అర్జున వీధి మీదుగా ఇంద్రకీలాద్రి దేవస్థానానికి వెళ్లే సంప్రదాయ మార్గంలో ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలు ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మార్గాన్ని పునరుద్ధరించేందుకు జిల్లా యంత్రాంగం, దేవాదాయ శాఖ, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించాలని కోరారు. సర్వేలో ఆక్రమణలు నిర్ధారణ అయితే నిబంధనల ప్రకారం తక్షణ చర్యలు తీసుకుని వాటిని తొలగించాలని, భక్తులకు సంప్రదాయ మార్గాన్ని అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.

ఘాట్ రోడ్డు భద్రతపై సాంకేతిక తనిఖీలు

ఇంద్రకీలాద్రి ఘాట్ రోడ్డు, కొండ చరియల భద్రతపై సంబంధిత నిపుణులతో సాంకేతిక తనిఖీలు నిర్వహించాలని అర్జీదారు కోరారు. భక్తులు, యాత్రికులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. దేవస్థానం మాస్టర్ ప్లాన్‌ను ప్రజలకు అందుబాటులో ఉంచడంతో పాటు, భక్తుల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించి ఆలయ అభివృద్ధి, యాత్రికుల భద్రతకు సంబంధించి శాశ్వత ప్రణాళిక రూపొందించాలని కోరారు.



కమిషనర్ సూచనల మేరకు చర్యలు

ఈ ఫిర్యాదుకు సంబంధించి దేవస్థానం కార్యనిర్వహణాధికారి కార్యాలయం స్పందించింది. పేర్కొన్న అంశాలపై తదుపరి చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి సంబంధించినదని సమాధానంలో తెలిపింది. కమిషనర్ కార్యాలయం నుంచి అందే సూచనల మేరకు దేవస్థానం కార్యనిర్వహణాధికారి తగిన చర్యలు చేపడతారని పేర్కొంది. ఇంద్రకీలాద్రి దసరా ఉత్సవాలకు రాష్ట్ర పండుగ హోదా పునరుద్ధరణ, ఉత్సవాల ఖర్చును ప్రభుత్వమే భరించడం, కామన్ గుడ్ ఫండ్ వినియోగంపై పారదర్శకత, సంప్రదాయ మార్గంలోని ఆక్రమణల తొలగింపు, భక్తుల భద్రతకు శాశ్వత చర్యలు తీసుకోవాలన్న అంశాలను అర్జీదారు తన ఫిర్యాదులో ప్రధానంగా ప్రస్తావించారు. ఈ అంశాలపై ప్రభుత్వం, దేవాదాయ శాఖ ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటాయన్నది వేచి చూడాల్సి ఉంది.

## బాధిత కుటుంబాలకు వడ్డీ రఘురాం దాతృత్వం - రూ. 60 వేల ఆర్థిక సాయం



**తాడేపల్లిగూడెం, అక్టోబర్ 14 (మీ వార్త ప్రతినిధి)** మండలంలోని వెంకట్రామన్నగూడెం, జగ్గన్నపేట గ్రామాలకు చెందిన వైసీపీ కార్యకర్తలు మరణించడంతో వారి కుటుంబాలను పరామర్శించి రూ. 60 వేల ఆర్థిక సహాయం అందజేసి వైసీపీ ఇంచార్జ్ వడ్డీ రఘురాం నాయుడు తన దాతృత్వాన్ని చాటుకున్నారు.తాడేపల్లిగూడెం మండలం వెంకట్రామన్నగూడెం గ్రామానికి చెందిన బొట్టా ముకేంద్ర ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ దుర్ఘటన గురించి తెలిసిన వెంటనే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తాడేపల్లిగూడెం నియోజకవర్గ ఇంచార్జ్ వడ్డీ రఘురాం నాయుడు బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, రూ. 50 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కష్ట సమయంలో అండగా ఉంటామని, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా కల్పించారు. అదేవిధంగా జగ్గన్నపేట గ్రామానికి చెందిన కూనపాముల గంగరాజు ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలిసిన వెంటనే వడ్డీ రఘురాం ఆయన కుటుంబ సభ్యులను కలిసి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, పార్థివ దేహానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని హామీ ఇస్తూ రూ. 10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమాల్లో వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రత్తిపాడు శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి దేవస్థానంలో 42వ సంవత్సర దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు



**పెంటపాడు, అక్టోబర్ 14 (మీ వార్త పెంటపాడు)** పెంటపాడు మండలం ప్రత్తిపాడు గ్రామంలో కొలువై ఉన్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి దేవస్థానంలో 42వ సంవత్సర దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. దేవస్థానం కార్యనిర్వహణ అధికారి జవ్వాది కృష్ణ, ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ శరన్నవరాత్రుల సందర్భంగా అమ్మవారు 9 రోజుల పాటు 9 అవతారాలలో భక్తులకు దర్శనమిస్తారని తెలిపారు. ప్రతిరోజూ ఉదయం అభిషేకాలు, కుంకుమార్చనలు, లలితా సహస్రనామ పారాయణలు, సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామన్నారు. విజయదశమి రోజున అమ్మవారికి ప్రత్యేకంగా చండీ హోమం నిర్వహిస్తామన్నారు. 28వ తారీఖున అమ్మవారి గ్రామ ఊరేగింపు గ్రామంలో అంగరంగ వైభవంగా జరుగుతుందన్నారు. 6వ తేదీన ఆలయంలో అఖండ అన్న సమారాధన ఘనంగా జరుగుతుందని తెలిపారు. భక్తులందరికీ ప్రతిరోజూ అన్నప్రసాద వితరణ ఉంటుందన్నారు.భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జవ్వాది కృష్ణ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తులందరూ ఈ కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ కోరుకుంది. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి జవ్వాది కృష్ణ, ప్రధాన అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నెల్లూరులో నారీ శక్తి వేడుకగా జె గోల్డ్ జ్యువెలరీ ఎక్స్‌పో





**నెల్లూరు జిల్లా అక్టోబర్ 14 (మీ వార్త ప్రతినిధి)** మంత్రి నారాయణ కుమార్తె షరణి చేతుల మీదుగా జె గోల్డ్ ఎక్స్‌పో ప్రారంభం.ప్రత్యేక డిజైన్లతో అట్టహాసంగా ప్రారంభమైన జె గోల్డ్ ఎక్స్‌పో .మహిళా సాధికారతకు ప్రతీకగా నారీ శక్తి కాన్సెప్ట్‌తో నిర్వహించిన అద్భుతమైన వేడుకలో భాగంగా, రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ కుమార్తె పొంగూరు షరణి నెల్లూరు ఆచారి వీధిలోని బార్కాస్ సెంటర్‌లో అక్టోబర్ 14 నుండి 18 వరకు జరగనున్న జె గోల్డ్ ఇన్-స్టోర్ ఎక్స్‌పోను ప్రారంభించారు. ?ముందుగా రిబ్బన్ కట్ చేసి, ఆ తర్వాత జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం ఆమె అక్కడ ఉన్న డిజైన్లను పరిశీలించి మీడియాతో మాట్లాడారు. మహిళల మనసును హత్తుకునే సరికొత్త తాళి చైన్లు, బ్లాక్ బీడ్స్ (నల్లపూసలు),మంగళసూత్రాలు, గోల్డ్ చైన్లు మరియు డైమండ్ ఆభరణాల ఎక్స్‌క్లూజివ్ కలెక్షన్ ఇక్కడ లభిస్తుందని ఆమె తెలిపారు. ఈ ఆభరణాలన్నీ బయటి నుంచి తెచ్చినవి కాకుండా, మార్కెట్లో ఎక్కడా దొరకని ప్రత్యేకమైన సొంత మ్యానుఫ్యాక్చరింగ్ డిజైన్లతో రూపుదిద్దుకున్నాయని చెప్పారు. కస్టమర్ల నమ్మకమే లక్ష్యంగా, ప్రతి ఒక్కరి బడ్జెట్‌కు సరిపోయేలా బేసిక్, రీజనబుల్ రేట్లతో అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలతో వీటిని అందుబాటులో ఉంచారన్నారు. గత 14 సంవత్సరాలుగా నెల్లూరులో సేవలందిస్తున్న రాహుల్ జైన్ గారి అద్భుతమైన ఆధ్వర్యంలో ఈ సంస్థ ముందుకు వెళ్తోందని కొనియాడారు. అంతేకాకుండా ఈ సందర్భంగా అధికారికంగా వెబ్‌సైట్‌ను కూడా లాంచ్ చేశామని తెలుపుతూ, నెల్లూరు ప్రజలందరూ, ముఖ్యంగా మహిళలు ఈ ఎక్స్‌పోను సందర్శించి డిజైన్లను తిలకించి షాపింగ్ చేయాలని పొంగూరు షరణి గారు పిలుపునిచ్చారు.

# కూటమి ధర్మాన్ని పాటించాలి.. పార్టీ ఆదేశాల మేరకే అభ్యర్థుల ఎంపిక

## ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ




**పి. గన్నవరం అక్టోబర్ 14(మీ వార్త విలేఖరి)** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, పి. గన్నవరం మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జనసేన పార్టీ పి. గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గ స్థానిక ఎన్నికల కోఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పి. గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ గిడ్డి సత్యనారాయణ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ కూటమి ధర్మాన్ని పాటించాలని, స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి పార్టీ అధిష్ఠానం నుంచి వచ్చే ఆదేశాలను తూచా తప్పకుండా అమలు చేయాలని సూచించారు. ఎవరూ స్వతంత్రంగా అభ్యర్థులను ప్రకటించకుండా, పార్టీ నిర్ణయం మేరకు ఎంపికైన అభ్యర్థుల విజయానికి సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో 100 శాతం విజయ లక్ష్యంతో ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని, పార్టీ నిర్ణయించిన అభ్యర్థులకు పూర్తి మద్దతు అందించాలని అన్నారు.ఈ సందర్భంగా నియోజకవర్గ సమన్వయకర్తలు, నిర్వాహక దళ్ సభ్యులు, కమిటీ ప్రతినిధులు తమ అభిప్రాయాలను ఎమ్మెల్యే గారికి వివరించారు. సమావేశంలో చర్చించిన అంశాలను పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్తలు, నిర్వాహక దళ్ సభ్యులు, సపోర్టింగ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎటపాకలో ఎన్‌ఫోర్స్‌మెంట్ మెరుపు దాడులు!

## 3,200 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం.. రెండు కేసులు నమోదు

## నాటుసారా అనర్థాలపై గ్రామాల్లో అవగాహన కార్యక్రమం



**ఎటపాక, అక్టోబర్ 14, మీ వార్త ప్రతినిధి:** అక్రమ నాటుసారా తయారీపై ఉక్కుపాదం మోపేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు రంగంలోకి దిగారు. రాష్ట్ర ఎన్‌ఫోర్స్‌మెంట్ సంచాలకుల ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన సంయుక్త ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు మంగళవారం ఎటపాక మండలంలోని పలు గ్రామాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించాయి. ఈ దాడుల్లో మొత్తం 3,200 లీటర్ల బెల్లపు ఊటను గుర్తించి ధ్వంసం చేయడంతోపాటు రెండు కేసులు నమోదు చేశారు.మండలంలోని గుండువారిగూడెం, పిచుకలపాడు గ్రామాల పరిధిలో అధికారులు తనిఖీలు చేపట్టారు. గుండువారిగూడెం గ్రామంలో నిర్వహించిన దాడుల్లో ఒక కేసులో 1,800 లీటర్లు, మరో కేసులో 1,400 లీటర్ల బెల్లపు ఊటను గుర్తించారు. మొత్తం 3,200 లీటర్ల బెల్లపు ఊటను అక్కడికక్కడే ధ్వంసం చేశారు. పిచుకలపాడు గ్రామంలో నిర్వహించిన తనిఖీల్లో ఎలాంటి అక్రమాలు గుర్తించలేదని అధికారులు తెలిపారు. నాటుసారాతో కలిగే అనర్థాలపై అవగాహన దాడుల అనంతరం గ్రామాల్లో నాటుసారా, అక్రమ మద్యం వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అధికారులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ పెద్దలు, మహిళలు, విద్యార్థులు కలిపి సుమారు 50 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. నాటుసారా తయారీ, వినియోగం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, కుటుంబాలపై పడే ప్రభావం గురించి వివరించి, అక్రమ మద్యం తయారీకి దూరంగా ఉండాలని సూచించారు. ఈ సంయుక్త దాడుల్లో అనకాపల్లి ఏసీ ఎన్‌ఫోర్స్‌మెంట్, రంపచోడవరం డీటీఎఫ్, ఖమ్మం, కొత్తగూడెం ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలతోపాటు చింతూరు ఎక్సైజ్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ విజయలక్ష్మి, ఎటపాక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వి. కృష్ణ, ఎటపాక ఎస్సై జి. అప్పలరాజు, చింతూరు, ఎటపాక, భద్రాచలం ఎక్సైజ్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ కిష్టయ్య, పాల్వంచ, మణుగూరు స్టేషన్ల సిబ్బంది పాల్గొన్నారు.

# కూటమి ధర్మం పాటిద్దాం అభ్యర్థుల విజయానికి కృషి చేద్దాం

## ఏపీ కార్మిక బోర్డు చైర్మన్ వలవల బాబ్జి



**తాడేపల్లిగూడెం అక్టోబర్ 14 (మీ వార్త ప్రతినిధి)** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కూటమి ధర్మం పాటించి అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఏపీ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల మల్లికార్జునరావు (బాబ్జి) అన్నారు. ప్రతి బుధవారం నిర్వహించే తెలుగుదేశం పార్టీ నాయకుల నియోజకవర్గం వారి సమావేశంను తాడేపల్లిగూడెం టిడిపి కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన నియోజకవర్గ ఇన్చార్జ్ వలవల బాబ్జి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కూటమి ధర్మం పాటించి కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. రిజర్వేషన్ల కేటాయింపుతో ఆశావహులు అందరికీ పదవులు రాకపోవచ్చని, అటువంటివారు చింతించకుండా అభ్యర్థుల విజయానికి కృషి చేయాలన్నారు. తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ విషయంలో తెలుగుదేశం పార్టీకే మున్సిపల్ చైర్మన్ ఇవ్వాలని అనేకసార్లు ముఖ్యమంత్రి కి తీర్మానం చేసి పంపినట్లు ఆయన తెలిపారు. మిత్ర ధర్మంలో భాగంగా తాడేపల్లిగూడెంలో ఎమ్మెల్యే, మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ జనసేన పార్టీకి కేటాయించడంతో తమ పూర్తి మద్దతు తెలిపామని పేర్కొన్నారు. ప్రస్తుతం మున్సిపల్ చైర్మన్ మాత్రం తెలుగుదేశానికే ఇవ్వాలనేది కార్యకర్తల అభిమతం అని ఆయన తెలిపారు. అందుకు తన పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఆశావహులలో పదవులు దక్కకపోతే తాను కూడా చేసేది ఏమీ లేదని, తనను అర్థం చేసుకోవాలని భావోద్వేగంగా మాట్లాడారు. కూటమి ధర్మాన్ని పాటిస్తూ రాష్ట్రంలోని నాయకులందరినీ కలుపుకొని వెళ్లేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఉదాహరించారు. నియోజకవర్గంలో కూడా తన పాత్ర కూడా అటువంటిదేనని తెలిపారు. తెలుగుదేశం పార్టీ బలంగా ఉన్నచోట తప్పక పోటీ చేయాలని, ఒకవేళ ఇద్దరు ముగ్గురు బరిలో ఉంటే ఆ గ్రామంలోని ముఖ్య నాయకులంతా కలిసి మాట్లాడి ఒక అభ్యర్థిని మాత్రమే ఉంచేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ సుప్రీంకోర్టు విచారణలో ఉందని, అది కూడా తొందరలోనే తీర్పు వస్తుందని, ఆ తీర్పుకు అనుగుణంగానే తాము నడుచుకుంటామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీ ట్రైలర్స్ ఫెడరేషన్ చైర్మన్ ఆకాశపు స్వామి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గొర్రెల శ్రీధర్, పట్టణ అధ్యక్షుడు పట్నాల రాంపండు, కొల్లూరి బాబు, శనగన శ్రీనివాస్ గౌడ్, బుద్ధన ధనరాజు, సబ్నీవీసు కృష్ణమోహన్, దాట్ల జగన్నాథరాజు, ముప్పిడి రమేష్, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జిలు, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**– కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి**







పాత పాల్వంచ మెప్మా సర్వసభ్య సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న – విమలాదేవి మహిళలు అన్ని రంగాల్లో రాణించి, అభివృద్ధి చెందాలని పాత పాల్వంచ 46 వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి అన్నారు. పాత పాల్వంచ గడియకట్ట లో బుధవారం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ( మెప్మా ), కరుణశ్రీ పేద ప్రాంత సమాఖ్య ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కార్పొరేటర్ విమలాదేవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమం కోసం అనేక పథకాలు చేపడుతున్నదని, మహిళలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ విమలాదేవిని మహిళా సమాఖ్య సభ్యులు ఘనంగా సత్కరించారు .ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ ఆర్గనైజర్ బి. సరిత, ఆర్.పి. వై. అరుణ కుమారి, కరుణశ్రీ సమాఖ్య అధ్యక్షురాలు జి. ఆదిలక్ష్మి, కార్యదర్శి షేక్ షాహీన్, కోశాధికారి ఎస్. కనకరాణి, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం కార్మిక ప్రాంతమైన రుద్రంపూర్‌లో ఘనంగా స్వర్ణ దుర్గమ్మ దేవి నవరాత్రోత్సవా లు ఆటో డ్రైవర్స్ ఓనర్స్ ఆధ్వర్యంలో నిత్య అన్నదాన సంతర్పణ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు

**కోనేరు సత్యనారాయణ, ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్.**

చుంచుపల్లి మండలం రుద్రంపూర్ ఆటో డ్రైవర్స్ మరియు ఓనర్స్ ఆధ్వర్యంలో కొలువుదీరిన శ్రీ స్వర్ణ దుర్గమ్మ వారి మండపంలో దేవీ శరన్నవరాత్రుల మహోత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా కొనసాగుతున్నాయి. గత 27 సంవత్సరాలుగా ఈ ఉత్సవాలను ఆటో కార్మికులు, యజమానులు ఐక్యతతో, సాంప్రదాయబద్ధంగా నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.?భక్తుల విశేష సహకారంతో గత సంవత్సరం నుంచి ప్రారంభించిన 'నిత్య అన్నదాన సంతర్పణ' కార్యక్రమాన్ని ఈ ఏడాది కూడా కొనసాగిస్తున్నా రు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర కాంగ్రెస్

# వైసీపీకి ఓటమి భయం... అందుకే ఆరాటం: మంత్రి నారాయణ ఫైర్




**నెల్లూరు జిల్లా అక్టోబర్ 15 (మీ వార్త ప్రతినిధి )** చట్టప్రకారమే ఎన్నికల ప్రక్రియ: మంత్రి నారాయణ.రోస్టర్ ప్రకారమే రిజర్వేషన్లు..మంత్రి నారాయణ.టీవీ లైవ్‌ల కోసమే వైసీపీ ఆరాటం: మంత్రి నారాయణ.మంచి చేసేవారికే ఓటేయండి: మంత్రి నారాయణ.మున్సిపల్ ఎన్నికల ప్రక్రియపై వైఎస్సార్‌సీపీ నేతలు చేస్తున్న అర్థం పర్థం లేని ఆరోపణలపై రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. వార్డుల విభజన, రిజర్వేషన్లు ఎలాంటి రాజకీయ ప్రమేయం లేకుండా పూర్తి చట్టప్రకారం, పారదర్శకంగా చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారని, నిబంధనల ప్రకారమే ముందుకు వెళ్లాలని కలెక్టర్‌కు పూర్తి స్వేచ్ఛ ఇచ్చామని ఆయన స్పష్టం చేశారు. డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ బీసీ కోటాలో పోటీ చేయాలనుకున్నంత మాత్రాన రిజర్వేషన్లు మార్చలేదని, రోస్టర్ ప్రకారమే మేయర్ స్థానం ఓసీ జనరల్‌గా ఖరారైందని తెలిపారు. తన నియోజకవర్గంలోనూ పలు డివిజన్ల రిజర్వేషన్లు మారినా తాము జోక్యం చేసుకోలేదని, ఓటమి భయంతోనే వైసీపీ ఉనికి కోసం ఆరాటపడుతోందని ధ్వజమెత్తిన మంత్రి, కేవలం టీవీలలో లైవ్‌లు మరియు పేపర్లలో ఉండాలనే ఉద్దేశంతోనే ఆ పార్టీ నాయకులు నిరాధార విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రశాంత వాతావరణంలో, పూర్తిగా ప్రజాస్వామ్య పద్ధతిలో నిష్పక్షపాతంగా జరిగే ఈ ఎన్నికల్లో ప్రజలంతా స్వచ్ఛందంగా పాల్గొని మంచి చేసే వారికి ఓటు వేయాలని పిలుపునిచ్చారు.

## నెల్లూరు కార్పొరేషన్ పీఠం జనరల్ కు కేటాయింపు.



**నెల్లూరు జిల్లా అక్టోబర్ 15 (మీ వార్త ప్రతినిధి )** నెల్లూరు లో నగర కార్పొరేషన్ అభ్యర్థి పై కూటమి పార్టీకి రాని స్పష్టత.అవకాశం ఉంటే రూప్ కోసం రాజ్యాంగం మార్చేందుకు అయినా సిద్ధం.మొదట పొత్తులో భాగంగా బీజేపీకి నెల్లూరు మేయర్ అభ్యర్థి గా అవకాశం.ముస్లిం లు తీవ్రంగా వ్యతిరేకించడం తో ఆ ఆలోచన మానుకున్న కూటమి.ఇప్పుడు రేసులోకి జనసేన అభ్యర్థి ఆరు నూరు అయినా నూరు నూట పదహారు అయినా రూప్ కుమార్ రేసులోనే ఉన్నారు...ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి..మున్సిపల్ శాఖా మంత్రి నారాయణ ఇద్దరూ రూప్ కుమార్ కు అభయహస్తం ఇవ్వడం తో ఇప్పుడు చివరగా ఎలాంటి నిర్ణయం రాబోతుంది..ఎవరు మేయర్ అభ్యర్థి గా ఫైనల్ గా ముందుకు వస్తారు అనేది చూడాలి...మరో వైపు వైసీపీ పార్టీ మాత్రం రిజర్వేషన్ లో ఖరారు కాకముందే ఆనం విజయ్ కుమార్ రెడ్డిని తమ మేయర్ అభ్యర్థి గా ప్రకటించడం విశేషం..

## చిక్కాల రామారావును ఘనంగా సత్కరించిన నెలపర్తి నాగరాజు



**పాయకరావుపేట, మీ వార్త ప్రతినిధి,అక్టోబరు 14 :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శిగా నెలపర్తి నాగరాజును పార్టీ అధిష్టానం నియమించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా బుధవారం నెలపర్తి నాగరాజు పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గం పరిశీలకులు చిక్కాల రామారావు స్వగ్రామం పెంటకోట వెళ్లి ఆయన స్వగృహంలో పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల వాణిజ్య విభాగం అధ్యక్షులు ఆడారి నూకరాజు, పార్టీ సీనియర్ నాయకులు నల్లబిల్లి సత్యనారాయణ, గారా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పీసీబీ రూపకల్పనలో ప్రాయోగిక నైపుణ్యాలు కీలకం

### ఏపీ నిట్ లో వర్క్ షాప్ ప్రారంభం




**తాడేపల్లిగూడెం, అక్టోబర్ 14 (మీ వార్త ప్రతినిధి)** ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో నూతన ఆవిష్కరణలకు పీసీబీ రూపకల్పన కీలకమని ఏపీ నిట్ ఎలక్ట్రికల్ విభాగాధిపతి డాక్టర్ శ్రీఫణికృష్ణ కర్రి అన్నారు. ఏపీ నిట్ లో డీఎస్ఐఆర్-సీఆర్ టీడీహెచ్ ఆధ్వర్యంలో పీసీబీ డిజైన్ పై రెండు రోజుల వర్క్ షాప్ బుధవారం ప్రారంభమైంది. ఐఐటీ హైదరాబాద్, పీఈఈసీ సంస్థ సహకారంతో దీన్ని నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పరిశ్రమల్లో వినియోగించే ఆధునిక సాంకేతికతపై ప్రాయోగిక అవగాహన పెంచుకోవాలన్నారు.ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ డాక్టర్ అల్లంశెట్టి శ్రీకాంత్ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ పరికరాల పనితీరును నిర్ణయించడంలో పీసీబీ డిజైన్ ప్రాధాన్యత ఎంతో ఉందన్నారు. ఈ రంగంలో పట్టు సాధిస్తే ఎంబెడెడ్ సిస్టమ్స్, పారిశ్రామిక ఆటోమేషన్ లో మంచి అవకాశాలు లభిస్తాయన్నారు.ప్రాజెక్టు మేనేజర్లు డాక్టర్ పెద్దపాటి శంకర్, డాక్టర్ వి.సందీప్, ఐఐటీ హైదరాబాద్ పరిశోధకులు వి.ప్రవీణ్, ఎన్.అవినాష్, కే.స్రవంత్ కుమార్ రాజు పాల్గొని పీసీబీ రూపకల్పనలోని సాంకేతిక అంశాలపై అవగాహన కల్పించారు.



## దశావతారాల కథ 'హైందవ'

బెల్లంకొండ సాయిశ్రీనివాస్ హీరోగా లుధీర్ బైరెడ్డి దర్శకత్వంలో రూపొందుతున్న మిస్టికల్ డివోషనల్ థ్రిల్లర్ 'హైందవ' నవంబర్ 27న విడుదలకానుంది. మహేష్ చందు నిర్మాత. సంయుక్త మీనన్ కథానాయిక. బుధవారం టీజర్‌ను ఆవిష్కరించారు. రంగాపురం అనే గ్రామంలోని పురాతన ఆలయంలో విగ్రహాలన్నీ మాయం అవుతాయి. అదే సమయంలో గ్రామంలో ఓ వ్యక్తి హత్యకు గురవుతాడు. ఈ కేసుని పరిశోధించడానికి దేవుడిపై నమ్మకం లేని ఓ పోలీస్ అధికారిని నియమిస్తారు. ఈ నేపథ్యంలో చోటుచేసుకునే ఆసక్తికరమైన సంఘటనలతో టీజర్ ఆద్యంతం ఆసక్తిని పెంచింది. అద్భుతమైన కథ, విజువల్స్‌తో కూడిన మిస్టికల్ థ్రిల్లర్ ఇదని, ప్రేక్షకులకు గొప్ప థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్‌ని అందిస్తుందని హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ తెలిపారు. దశావతార గుడి నేపథ్యంలో జరిగే కథ ఇదని దర్శకుడు పేర్కొన్నారు.



## 'కల్కి 2' సెట్స్‌లోకి రెబల్ స్టార్ ప్రభాస్.. త్వరలో ప్రారంభం కానున్న భారీ షెడ్యూల్!

పాన్ ఇండియా రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా తెరకెక్కుతున్న మోస్ట్ అంటెసిపేటెడ్ సీక్వెల్ చిత్రం 'కల్కి 2898 ఏడీ -- పార్ట్ 2' షూటింగ్‌కు సంబంధించి క్రేజీ అప్‌డేట్ వచ్చింది. టాలెంటెడ్ డైరెక్టర్ నాగ్ అశ్విన్ తెరకెక్కిస్తున్న ఈ సైన్స్ ఫిక్షన్ పౌరాణిక చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. మొదటి భాగం ఘనవిజయం సాధించడంతో, దర్శకుడు నాగ్ అశ్విన్ ఈ సీక్వెల్‌ను మరింత ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన తదుపరి షెడ్యూల్ మరియు షూటింగ్ పనులు వేగంగా జరుగుతున్నాయి. అయితే ప్రభాస్ రేపటినుంచి ఈ సినిమా షూటింగ్ సెట్స్‌లో అడుగుపెట్టబోతున్నట్లు తెలుస్తుంది. ప్రభాస్ తన కీలక సన్నివేశాల షూటింగ్‌లో పాల్గొనబోతున్నాడు. అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్ లాంటి దిగ్గజ నటులు నటిస్తున్న ఈ ప్రాజెక్ట్‌ను 2027 నాటికి పూర్తి చేసి, భారీ స్థాయిలో ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ప్రభాస్ కొత్త షెడ్యూల్ అప్‌డేట్‌తో ఆయన అభిమానులు ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు.

## కథలు నచ్చక.. కాస్త విరామం!

తొమ్మిది నెలలుగా తాను ఒక్క చిత్రాన్ని కూడా అంగీకరించలేదని అగ్ర కథానాయిక మృణాల్ ఠాకూర్ స్పష్టం చేసింది. అల్లు అర్జున్ 'రాకా' చిత్రంలో ఈ భామ కీలక పాత్రను పోషిస్తుందనే వార్తలొస్తున్నాయి. ఈ నేపథ్యంలో మృణాల్ ఠాకూర్ తాజా వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. 'గత తొమ్మిది నెలలుగా ఏ సినిమాకూ సంతకం చేయలేదు. ఆఫర్లు బాగానే వస్తున్నాయి. కానీ కథలు నా మనసుకు నచ్చడం లేదు. అందుకే సినిమాలకు విరామం తీసుకున్నా. ఒక సినిమా కోసం మూడునాలుగు నెలల సమయాన్ని వెచ్చించాల్సి వస్తున్నది. అంత సమయాన్ని కేటాయిస్తున్నామంటే కథలో ఏదో ఒక ప్రత్యేకత ఉండాలి కదా' అని మృణాల్ ఠాకూర్ చెప్పుకొచ్చింది. 'రాకా' సినిమాలో మృణాల్ ఠాకూర్ నటిస్తున్నదని, ఆమె షూటింగ్‌లో కూడా పాల్గొంటున్నదని ముంబై సినీ వర్గాల్లో కథనాలు వెలువడ్డాయి. అయితే ఈ విషయంపై ఇప్పటివరకూ చిత్రబృందం ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.

